దారి సౌకర్యం లేని పిట్టలగూడెం గ్రామానికి బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి 3

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి 2

సూర్యాపేట | శనివారం | 28-09-2024 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 215 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## పర్యాటక ప్రాంతాలుగా
# చారిత్రక భవనాలు

- హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ
- పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ ఒప్పందం
- మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్న సిఎం రేవంత్




హైదరాబాద్,సెప్టెంబర్27 (( నిజం చెపుతాం

మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్దరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాల జీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయ పడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్దరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్‌కు ఘనంగా నివాళి

హైదరాబాద్,సెప్టెంబర్27(( నిజం చెపుతాం

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పలువురు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించచారు. చిత్రంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, మైనంపల్లి రోహిత్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి ఉన్నారు. ఇదిలావుంటే ఆచార్యకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులు నివాళి అర్పించారు. తొలిదశ ఉద్యమంలో ఆయనది కీలక భూమికి అని కొనియాడారు.

## జగన్‌ను ఏ బిజెపి నేతా అడ్డుకోలేదు

- డిక్లరేషన్‌కు భయపడే తిరుమలకు వెళ్లలేదు
- డిక్లరేషన్ సంగతి తెలిసీ రాజకీయం చేయడం తగదు
- పొంగులేటి నివాసంలో ఇడి సోదాలకు బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు

ఖమ్మం,సెప్టెంబర్27 ( నిజం చెపుతాం

తిరుమలకు తాను వెళ్తానంటే బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. వైసీపీ అధినేతను బీజేపీ నేతలు ఎవ్వరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే జగన్ తమ పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు జగన్ చేసిన వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం పర్యటన సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ... 'డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే తిరుమలకు జగన్ వెళ్లలేదు. బీజేపీ నేతలు ఆయన్ని అడ్డుకోవడానికి చూశారనేది పచ్చి అబద్ధం. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేకే బీజేపీపై ఆయన బురదజల్లుతున్నారు. అన్యమతస్తులు దేవాలయాల్లోకి వెళితే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని రాజ్యాంగంలో ఉంది. మసీదులోకి వెళ్తే టోపీ, కర్చీఫ్ పెట్టుకుంటున్నారు. అలాగే హిందూ ఆలయాలకు వస్తే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలి. 5సార్లు తిరుమలకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించినట్లు స్వయంగా జగనే చెప్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు తిరుమలకు వైసీపీ అధినేత వెళ్లారు. ఆయన తిరుమలకు రావడంలో ఎలాంటి తప్పు లేదు. అయితే ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. దానిపై సంతకం పెట్టాలనే హిందూ సమాజం ఆయన్ని అడిగింది. ఇది ఫ్యాన్ పార్టీ అధినేతకే కాదు.. అందరికీ వర్తిస్తుంది. ప్రతి రోజూ వేల మంది దళితులు తిరుమలకు వెళ్తున్నారు. ఇప్పటివరకూ తిరుమల వద్ద కులం పంచాయితీ లేదు. కానీ ప్రస్తుతం జగన్ ఆ ప్రస్తావన తెస్తున్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెడితే పాస్టర్లతోనో లేక విదేశాల నుంచి వచ్చే ఫండ్స్‌కు ఇబ్బంది వస్తుందనో ఏమో ఆయన సంతకం పెట్టలేక తిరుమల పర్యటనపై వెనక్కి తగ్గారని మండిపడ్డారు. అన్యమతస్తులు పవిత్ర తిరుమల ఆలయానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. కేవలం ఇక్కడే కాదు.. చాలా హిందూ ఆలయాల్లో ఈ విధానం ఉంది. దేశంలో చాలా ఆలయాల్లో డిక్లరేషన్ నిబంధన ఉంది.



## మాది నిర్మాణం.. మీది విధ్వంసం

- డబుల్ ఇళ్ల నిర్మాణమే ఇందుకు సాక్ష్యం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్27(( నిజం చెపుతాం)

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. ఇప్పటికే కొన్ని వందల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అనేక మందికి నోటీసులు కూడా ఇచ్చారు. తాజాగా మూసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నేసింది. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. హైడ్రా టార్గెగా మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్షం ఇదే అంటూ పేర్కొన్నారు. మేము నిర్మిస్తే – మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం – మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి – లక్షల కూల్చివేతలు మీవి. మూసి నది సాక్షిగా ఇదిగిదిగో మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్షం ఇదే. కట్టలేదన్నారు – ప్రజలను మభ్యపెట్టాం అన్నారు – మరి లక్ష ఇండ్లు రాత్రికి రాత్రికి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి.. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా.. కేసీఆర్ నిజం, అయన హామీలు నిజం ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా. మీ జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఇవ్వాళా కేసీఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయి. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం – కేటాయింపులు నిజం. మీ నాలుకలు తాటి మట్టలు కాకుంటే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## నామతం సమానత్వం..
## డిక్లరేషన్‌లో రాసుకోండి

- తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్..మీడియాతో సమావేశం

అమరావతి,సెప్టెంబర్27( నిజం చెపుతాం

నా మతమేమిటని అందరూ అడుగుతున్నారని..నా మతం మానవత్వమని కావాలంటే డిక్లరేషన్‌లో రాసుకోవాలని జగన్ సవాల్ చేశారు. దేవుడి దగ్గరకు వెళ్తూంటే ఏ మతం అని అడుగుతారా అని ప్రశనించారు. తిరుమల పర్యటనను రద్దు చేసుకున్న తర్వాత జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిక్లరేషన్ అంశంపై స్పందించారు.

## జగన్‌ను తిరుమల వెళ్లకుండా అడ్డుకున్నామా.?

- జగన్‌కు పోలీసులు అలా నోటీసులు ఇచ్చారా
- అబద్దాల ప్రచారంతో ప్రజలను మోసం చేయలేరు
- తిరుమల పవిత్రతను ఎవ్వరైనా కాపాడాల్సిందే
- జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



అమరావతి,సెప్టెంబర్27(( నిజం చెపుతాం

వైకాపా అధినేత జగన్‌ను తిరుమలకు వెళ్ల వద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలు ఖండించారు. వెలగపూడిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. నోటీసులు ఇచ్చారు, నిలుపుదల చేశారని ఆరోపిస్తున్నారు.. జగన్‌కు ఏమైనా పోలీసులు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే.. మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. అబద్దాలు ప్రచారం చేస్తూ.. ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల తితిదేలో చోటుచేసుకున్న పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంది. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్లాలంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందే. ఆచారాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇతర మతాలను గౌరవించాలి. సొంత మతాన్ని ఆచరించాలని చంద్రబాబు అన్నారు. ఇంతకుముందు జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి గౌరవంగా దర్శనం చేసుకున్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే.. ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమే. బైబిల్‌ను నాలుగు గోడల మధ్యే ఎందుకు చదవాలి.. చర్చికి కూడా వెళ్లి బైబిల్ చదవొచ్చు. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబుతున్నారు. నెయ్యి కల్తీ జరగలేదని అంటున్నారు. ఏఆర్ డెయిరీ 8 ట్యాంకర్లు పంపింది.. అందులో 4 ట్యాంకర్లు వాడారు. ఈ నివేదిక ఇచ్చింది ఎన్‌డీడీబీ.. మేం కాదు. ఈ నివేదిక దాస్తే మేం తప్పు చేసినట్లే అవుతుంది. నెయ్యి కల్తీ జరగలేదని మీరు ఎలా చెబుతున్నారు. అడల్టరేషన్ పరీక్షకు గతంలో మీరు ఎందుకు పంపలేదు? టెండర్లు పిలిచేందుకు నిబంధనలు ఎందుకు మార్చారో చెప్పాలి? నాసిరకం పదార్థాలతో ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఈవో చెప్పలేదు.. నివేదికలు లేవు అంటూ అబద్దాలు చెబుతున్నారు. రామతీర్థం, అంతర్వేది ఘటనలపై ఇప్పటి వరకు విచారణ జరగలేదు. క్రైస్తవుడిని అని ఒప్పుకొన్నాక డిక్లరేషన్ ఇచ్చేందుకు ఇబ్బంది ఏంటి? మీరు చేసిన అబద్దాలను ఖండించకుంటే అవే నిజమని అనుకుంటారు. తప్పు జరిగినప్పుడు విచారం వ్యక్తం చేయాలి..

## కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజ సేవ స్ఫూర్తిదాయకం: తిప్పన విజయసింహా రెడ్డి




మిర్యాలగూడ సెప్టెంబర్ 27(నిజం న్యూస్ ). బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము, రెడ్డి కాలనీలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి పార్టీ ముఖ్యనేతలతో కలిసి బాపూజీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తిప్పన మాట్లాడుతూ, "కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో తన విశేష కృషితో ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. సమాజానికి సేవ చేయడంలో ఆయన చూపిన నిరంతర తపన ఎంతో స్ఫూర్తిదాయకం. బాపూజీ జీవితమంతా ప్రజాస్వామ్య స్ఫూర్తితో, సామాజిక సమానత్వం కోసం గడిపారు. రైతులకు గౌరవం పెంచుతూ, వారి హక్కులను కాపాడడంలో ఆయన చేసిన పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలకంగా మారింది. ఆయన చేసిన సేవలు, మన రాష్ట్రానికి అందించిన మేలు ఎంతో గొప్పది." అని కొనియాడారు.

## బిఎల్ఆర్ ఆధ్వర్యంలో బాపూజీకి ఘన నివాళులు





మిర్యాలగూడ సెప్టెంబర్ 27(నిజం న్యూస్ ). తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్‌తో కలిసి బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో తన పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, తెలంగాణ అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ముందుండి ప్రజల హక్కుల కోసం తన వాణిని వినిపించి, ఆందోళనలకు నాయకత్వం వహించారు. తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు అపారమని, తన ఆస్తి అంతా కూడా ఉద్యమానికి ఉపయోగించి ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. వివిధ కుల సంఘాల పెద్దలు, పట్టణ ప్రముఖులు, బీసీ సంఘం నేతలు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సహా అనేక మంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం



వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారులు జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి హర్ష ద్వానాల మధ్య వేడుకలు జరిపారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకారులకు గుర్తింపు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారుల ఆశలు చిగురుస్తున్నాయని వెంటనే ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, మల్లం వెంకటేశం, బత్తిని రవి, రమేష్, గంధమల్ల బాలయ్య, మంటి లింగయ్య, కదిరేని స్వామి, సురుపంగా గణేష్, కీర్తి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు -ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నివాళులు అర్పించిన కోదండరాం, లింగం గౌడ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (నిజం న్యూస్)


ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, విద్యార్థి ఉద్యమకారులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**కోదండరాం ప్రసంగం: బాపూజీ ప్రత్యేకత**

ప్రొఫెసర్ కోదండరాం ఈ సందర్భంగా మాట్లాడుతూ, "కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజా నాయకుడు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర నిరుపమానం. స్వాతంత్ర్య సమర యోధుడిగా ఆయన తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. రాష్ట్ర సాధన కోసం నిస్వార్థంగా పోరాడిన బాపూజీ మనకు ఆదర్శప్రాయుడు. వారి అనుకరణతోనే మనం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి" అని తెలిపారు.

**జాజుల లింగం గౌడ్ ప్రసంగం: సేవలు వెలకట్టలేనివి**

జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, "కొండా లక్ష్మణ్ బాపూజీ %వశ్రీఖఅస్త్రుఋఖ% ప్రాజెక్టు రూపకల్పనలో భాగస్వామిగా నిలిచారు. ఆయన సేవలు ఎప్పటికీ వెలకట్టలేనివి. యవతకు ఆయన ప్రేరణ. %వశ్రీఖఅస్త్రుఋఖ% సార్వభౌమత్వం కోసం ఆయన చేసిన కృషి మనం తరతరాలకు స్ఫూర్తిదాయకం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకున్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి



మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (నిజం న్యూస్).

సాగర్ రోడ్‌లోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పూలమాలలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది.భారత స్వాతంత్ర్య సంగ్రామ పోరాట నాయకుడు, తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ తెలంగాణ పోరాటయోధుడు, నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు మిర్యాలగూడ పట్టణ శాసన సభ్యులు గౌరవనీయులు బత్తుల లక్ష్మారెడ్డి గారు, మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం, మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ ప్రముఖులు, బీసీ సంఘాల నాయకులు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ గారి పిలుపుమేరకు ఐక్యవేదిక కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు. బాపూజీ గారి సేవలను గుర్తు చేసుకుని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి పద్మశాలీ వ్యక్తి కూడా ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో బాధితులకు ఆర్థిక సహాయం



మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (నిజం న్యూస్)

హైదరాబాద్: 45వ వార్డులో గ్యాస్ సిలిండర్ పేలి సోమ సుగుణమ్మ గారి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనతో నిరాశ్రయులైన వారికి స్థానిక వార్డు కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ గారు 5000 రూపాయల ఆర్థిక సహాయం, ఒక క్వింటా బియ్యం, వంట సామాగ్రి మరియు చీరలు అందించారు. ఈ సందర్భంగా, బాధితులకు ధైర్యం ఇచ్చి, "నేను మీతో ఉన్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు, మరియు వారు బాధితులను మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. సంఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, వారు ఆర్థిక సహాయం అందించడం ద్వారా బాధితుల సంక్షోభాన్ని తేలికపరచాలని లక్ష్యం పెట్టుకున్నారు.

## హైదరాబాదులోనీ పీపుల్స్ ప్లాజా లో ఎగ్జిబిషన్



పుట్టపాక ఖుషి శ్రీ టైం,డై హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్షన్ వారి చేనేత ప్రదర్శన అమ్మకం

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 27,(నిజంచెపుతాం):సరస్ ఫెయిర్,ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ పుట్టపాక ఖుషి శ్రీ టై,డై హ్యాండ్లూమ్ నిర్వహించారు. ఎగ్జిబిషన్లో పుట్టపాక చేనేత వస్త్రాలను ప్రదర్శించారు. పుట్టపాక లో తయారై తేలియా రుమాల్,వస్త్రాలను సిల్క్ చీరలు,ఫ్యాబ్రిక్ డ్రెస్ మెటీరియల్, దుప్పట,డబుల్ ఇక్కత్,సారీస్ సికో,సిల్క్ ఫ్యాబ్రిక్ ఇక్కత్ టాప్స్,ఇక్కత్ టవల్స్ ఇక్కత్ లుంగీలు. ఇక్కత్ బెడ్ షీట్స్,వస్త్రాలను అమ్మకం చేస్తున్నారు.ఈ ఎగ్జిబిషన్లో గజం స్వప్న,గడ్డం వెంకటయ్య,సిసి,సంస్థాన్ నారాయణపురం మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లులేని పేదలందరికి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలి



సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి

వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

ఇండ్లులేని పేదలందరికి ఇండ్లను వెంటనే మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అదేవిధంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కాలంగా నూతన పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు నేటికి ఇవ్వడం లేదని వెంటనే అర్హులైన వారందరికీ నూతన పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు పిట్టల అంజయ్య, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి బూడిద మణెమ్మ, సైదులు, బోగారం అండాలు, పుల్లకొల్ల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో నూతన ఉష డయాగ్నిక్ సెంటర్ ప్రారంభం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 27,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా ఉష డయాగ్నిక్ సెంటర్ ను నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,స్థానిక ఎస్సై జగన్,మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, కత్తుల లక్ష్మయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మహ్మదాబాద్ మాజీ సర్పంచ్ ప్రముఖ రెడ్డి,కట్టెల బిక్షం,ఎడ్ల సత్తయ్య,మల్ల యాదిరెడ్డి,రాసాల వెంకటేశం,ఉప్పల నాగరాజు,సికిలమెట్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (నిజం న్యూస్)



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ రోజు బధిర విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన అనేక రకాల కళాకృతుల ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ స్టాల్‌ను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారు రూపొందించిన కళాకృతులు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు గ్రహీత శ్రీమతి సందీపరెడ్డిని, బధిర విద్యార్థులకు అందించిన శిక్షణకు గాను, శాలువాతో సన్మానించడం జరిగింది. తన శిక్షణ ద్వారా విద్యార్థులకు కళా సామర్థ్యాలను పెంపొందించడంలో చేసిన కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బడి అంటే దేవాలయంతో సమానం



బడి బాగుంటే ఊరంతా బాగున్నట్టే

పిల్లల భవిష్యత్తు ఈ ప్రాంత భవిష్యత్తు బడి తోనే ముడిపడి ఉంది

చదువు విషయంలో రాజీ పడొద్దు

చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యం ప్రతి పాఠశాలకు గ్రౌండ్ ఉండాలి....కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 27 (నిజం న్యూస్): బడులు దేవాలయాలతో సమానమని, బడి బాగుంటే ఆ గ్రామం ఆ ప్రాంతం బాగుపడుతుందని,ఏ గ్రామంలోని పిల్లలు ఆ గ్రామంలోని పాఠశాలలో చదివితే ప్రభుత్వ పాఠశాలలు సక్సెస్ అవుతాయాని అన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో పారిశుద్ధ పనులను పరిశీలించడానికి వెళ్లిన రాజగోపాల్ రెడ్డి అక్కడే ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బాత్రూం లను పరిశీలించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకున్న ప్రాముఖ్యత గురించి తెలియజేశారు..చదువు విషయంలో అందరూ సమానులేనని విదేశాలలో పేదవాడి కొడుకు దేశ ప్రధాని కొడుకు ఒకే స్కూల్లో చదువుతారని అక్కడ తారతమ్యాలు ఉండవని గుర్తు చేశారు....చిన్ననాటి నుండే పిల్లలకు ధనిక పేద అనే తారతమ్యాలు లేకుండా ఒకే కాంపౌండ్ లో చదువు చెప్పిస్తే పెద్దయ్యాక అందరూ సమానమనే భావనతో జీవిస్తారన్నారు.. పులి పలుపుల ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నుండి పది లక్షలు మంజూరు చేశారు...అభివృద్ధి జరగాలంటే నేనొక్కడినే అనుకుంటే కాదు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి గ్రామాల అభివృద్ధి జరగాలంటే నేనొక్కడినే అనుకుంటే సరిపోదని ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.. పులి పలుపుల, సింగారం గ్రామాలలో పలు కాలనీలలో తిరుగుతూ సమస్యలు దగ్గరుండి తెలుసుకున్నారు... ఆ సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలను పర్యటిస్తున్న సందర్భంలో గౌరవ మునుగోడు శాసనసభ్యులతో పాటు మునుగోడు మండల ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధికారి మురళీ, డిప్యూటీ %ఎతీశీ% నరేష్, పంచాయితీ రాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఇంట్రా ఏఈ మనిదీప్, విద్యుత్ ఏఈ సురేష్, సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శి గీత లు పాల్గొన్నారు...

## మిర్యాలగూడలో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తున్నా చర్యలు లేకపోవడంపై బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి ఆగ్రహం, సమావేశం వాకౌట్



మిర్యాలగూడ, సెప్టెంబర్ 27:(నిజం న్యూస్).

మిర్యాలగూడ మున్సిపాలిటీలో పట్టణ అభివృద్ధి పనులు రాజకీయం కారణంగా దెబ్బతింటున్నాయని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి తీవ్రంగా విమర్శించారు. రాజకీయ వైషమ్యాలు ప్రక్కకు పెట్టి పట్టణ అభివృద్ధి కోసం ప్రతి వార్డులో నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను ఆమె కోరారు.మిర్యాలగూడలో ప్రజలు విషజ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాల బారిన పడుతున్నారని, మురికి కాలువల్లో శిల్ట్ తీసే పనులు జరగకపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిల్ ఆమోదం పొందిన పనుల టెండర్లను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్యలను పట్టించుకోవడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని రమాదేవి మండిపడ్డారు.బీజేపీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ నిరంతరం పని చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడంలో విఫలమైన అధికారులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కారణంగానే బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి సమావేశాన్ని వాకౌట్ చేయడం జరిగింది.

## మైత్రి డిజిటల్ స్టూడియోను ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి




మోటకొండూరు: సెప్టెంబరు 27(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామంలో మైత్రి డిజిటల్ స్టూడియోను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్ ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్,యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పబ్బతి జయంత్ రెడ్డి మైసయ్య, చిరంజీవి,విజయ్, యాదగిరి గౌడ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రుణమాఫీ చేస్తున్నాం



కొన్ని సాంకేతిక సమస్యల వల్ల కొంతమందికి రుణమాఫీ కాలేదు

అందరికీ రుణమాఫీ అవుతుంది ఓపిక పట్టండి

ప్రాజెక్టుల విషయంలో నీళ్ల విషయంలో రైతుల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదు

బ్రాహ్మణ వెల్లాంల ద్వారా మునుగోడుకు త్వరలోనే సాగునీరు

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 27 (నిజం న్యూస్): గత పాలకులు పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఖజానా ను ఖాళీ చేశారని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ నాయకత్వంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొందరికి సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ అవ్వలేదని ఆ సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి అధికారులు పనిచేస్తున్నారని రుణమాఫీ కావడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి రైతులు ఓపిక పట్టాలని చెప్పారు... మునుగోడు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ పనుల పరిశీలన గ్రామాలలో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి రైతులు రుణమాఫీ విషయాన్ని తీసుకురాగా పై విధంగా స్పందించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరు మీద లక్ష కోట్లు తరలించి నల్గొండ జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోలేదని, ప్రస్తుతం మన జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మా సోదరుడు మంత్రి వెంకటరెడ్డి ల చొరవతో జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటామని త్వరలోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు...

## ఎన్జీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం




కాన్టెన్సీ ఇంచార్జ్ సెప్టెంబర్ 27 (నిజం న్యూస్)

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశా ల(అటానమస్)లో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ పరంగి రవికుమార్ అధ్యక్షతన యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ చరిత్ర,సంస్కృతి, వారసత్వం ప్రతిబింబించే అనేక కట్టడాలు పవిత్రమైన ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలు ప్రకృతి సోయగాలతో అలరారే అనేక ప్రదేశాలు నల్లగొండ జిల్లాలో అడుగడుగున కలవు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న ప్రదేశాలు కూడా కలవు అన్నారు. డాక్టర్ పరంగి రవికుమార్ మాట్లాడుతూ. ఇండియాలో టూరిజంకు విదేశీ మారక నిల్వలను లక్షకోట్ల డాలర్లకు చేర్చాలన్నది కేంద్రం యొక్క లక్ష్యం అని ఆ దిశగా కొనసాగాలని, పర్యాటకం మరియు శాంతి లక్ష్యంతో ఆకట్టుకునే బీచ్ లు ఉల్లాసరించే సముద్ర క్రీడలు, విపరీతమైన వృక్ష జాతులతో పర్యాటకానికే తలమానికంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డా. మునిస్వామి మాట్లాడుతూ జి డి పి లో పర్యాటకం రంగం వాటాపెరిగి ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఈ పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని యువత రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కో ఆర్డినేటర్ నర్సింగు కోటయ్య ,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డా. వెల్ద%శీ%డి శ్రీధర్, డా టంగు టూరు సైదులు,బోధన మరియు బోధనేతర సిబ్బంది యువ టూరిజం క్లబ్ స్టూడెంట్ కో ఆర్డినేటర్ బి సాయితేజ ,విద్యార్ధిని సభ్యులు , విద్యార్దులు పాల్గొన్నారు

## మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డికి పితృవియోగం

రాజాపేట,సెప్టెంబర్ 27 (నిజంచెపుతాం)



రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి తండ్రి గొల్లపల్లి కృష్ణారెడ్డి(97) శుక్రవారం మృతి చెందాడు. గత 20 రోజులుగా అనారోగ్యం బారిన పడిన కృష్ణారెడ్డి మృతి చెందగా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. శనివారం సొంత గ్రామమైన జాలలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు చెప్పారు.

## శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి వేడుకలు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్, సెప్టెంబరు 27(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుడు,తొలి దశ మలిదశ తెలంగాణ పోరాట యోధుడు,, శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109 జయంతిని ప్రభుత్వ పాఠశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో..ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరు అన్నారు, ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని వాంకిడి అనే కుగ్రామంలో ఒక నిరుపేద చేనేత కుటుంబంలో 1915 సెప్టెంబర్ 27న బాపూజీ జన్మించారు. భూమికోసం, భుక్తికోసం, నిజాం సంస్థానంలో సుదీ ర్ఘకాలం కొనసాగిన సంగ్రామంలో జనానికి అండగా నిలిచారు. ఆయన ఇచ్చిన 'జై తెలంగాణ' నినాదం ప్రజా బాహుళ్యాన్ని జాగృత పర్చింది. 1938లో తాను మెట్రిక్యులేషన్ చదువుతున్న ప్పుడే హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ లో చేరి పౌర హక్కుల ఉద్యమం,వందేమాతర ఉద్యమం,ఆంధ్ర మహా సభల్లో క్రియాశీలక పాత్ర పోషించి పలువురు జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించారు. ప్రభుత్వాలు సమగ్ర కుల గణన చేపట్టి ఆ దిశలో ముందడుగు వేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వారి ఆశయాలను,ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు,గొట్టిపాముల,బాబురావు

బట్టు రామ చంద్రయ్య, కడారి వెంకటేష్, రత్నపురం పద్మ,మెరుగు మధు తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాంత ప్రజల మనుగడ, జీవనం, జీవితం, ఆరోగ్యం గురించి పాలకులకు పట్టదా ..?

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాన్,సెప్టెంబరు: 27(నిజం చెపుతాం)

మూసీ పరిహాక ప్రాంతం జల కాలుష్యంతో ప్రజల, పశుపక్ష్యాదుల మనగడకే ప్రమాదం ఏర్పడి వారి జీవనం,జీవితం,ఆరోగ్యం పాడవుతుంటే మూసీ కాలుష్యాన్ని నివారించి ప్రజలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించవలసిన బాధ్యత పాలకులకు లేదా లేక అన్నీ తెలిసిన పట్టదా అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో సిపిఎం 13వ శాఖ మహాసభ బోయపల్లి పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...నూటికి నూరు శాతం మూసీ ప్రాంతమైన భూదాన్ పోచంపల్లి మండలం ఒకపక్క మూసీ కాలుష్యంతో మరోపక్క పరిశ్రమల వాయు కాలుష్యంతో నీరు, భూమి, గాలి కాలుష్యంగా మారి ఆ నీటి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు మరియు చర్మవ్యాధులు కిడ్నీ వ్యాధులు గర్భిణీలకు గర్భస్రావం వంటివి వాటికి ప్రజలు పెద్ద ఎత్తున గురవుతున్నారని అన్నారు. మూసీ జలాలతో పండిన పంటలు మొత్తం విషతుల్యము ఏర్పడుతున్నాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారని అన్నారు. ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు,ప్రసాదం విష్ణు పాల్గొని ప్రసంగించగా గ్రామ శాఖ కార్యదర్శి నెలికంటి జంగయ్య,కూసుకుంట్ల జంగారెడ్డి,కుంభం జనార్ధన్, నెలికంటి నిర్మల,కోట పాండురంగారెడ్డి,సామల బుచ్చిరెడ్డి,కోట జనార్దన్ రెడ్డి,కుంభం అచ్చయ్య, కోట భూపాల్ రెడ్డి, సామల నర్సిరెడ్డి,మేకల నరసింహ,ఎలమ సత్తిరెడ్డి,నూకల బుచ్చయ్య,కందాడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ చైతన్య సదస్సుకు హాజరైన: 327 యాదాద్రి జిల్లా యూనియన్ నాయకులు




రాజాపేట,సెప్టెంబర్ 27(నిజంచెపుతాం)

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -327 ఐఎన్టీయూసీ, టీజీ ఎస్పీడీసీఎల్ ఆర్టిజన్ చైతన్య సదస్సు శుక్రవారం ఉప్పల్ డిపో బండి గార్డెన్స్ లో నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు, ఏ పీ ఎస్ సి బి రూల్స్ అమలు చేయాలని విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్య, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ, కూసింగి శ్రీనివాస్,132 కె.వి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్,సతీష్ కుమార్,గ్యార నర్సింగరావు,రామచంద్ర రెడ్డి,అమరేందర్, భాస్కర్,బాలకృష్ణ,సాగిని రమేష్,మహమ్మద్ హైమత్, వెంకటేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దారి సౌకర్యం లేని పిట్టలగూడెం గ్రామానికి బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

మోటకొండూరు: సెప్టెంబరు 27(నిజం చెపుతాం)




యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పిట్టల గూడెం గ్రామానికి మంజూరైన చాడ నుండి బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం తెలిపారు. శుక్రవారం రోజున పిట్టల గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ రెండవ మహాసభ కాలియా గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభకు ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పిట్టల గూడెం గ్రామం అని ఆ గ్రామానికి కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు,స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బొలగాని జయ రాములు మాట్లాడుతూ... పిట్టల గూడెం గ్రామంలో కనీస వసతులైన స్మశాన వాటిక స్థలం కానీ గ్రామంలో మోరీల ఏర్పాటు కాని బాత్రూం లో ఏర్పాటు గాని రోడ్ల వసతులు గాని సక్రమంగా లేవని వాటి పరిష్కారం కోసం గతంలో చాలా ఆందోళనలు చేశారని వాటిని స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కొత్త ప్రభుత్వంపై ఆశలతో కొత్త ప్రజాప్రతినిధులకు మద్దతు తెలిపారని వారి ఆకాంక్షలను ఆశలను స్థానిక ప్రజాప్రతిథులైన బీర్ల ఐలయ్య తీర్చవలసిన అవసరం ఉన్నదని అన్నారు. తదనంతరం సిపిఎం పార్టీ గ్రామ శాఖ నూతన శాఖ కార్యదర్శిగా తుమ్మల మల్లేశం శాఖ సహాయ కార్యదర్శిగా కాలియ విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ మహాసభలో కాలియ గోపాల్,కాలేయ యాకుబ్,చిన్న చందు. కాలియా నాయక్,కాలేయ శంకర్. ఖాళీయా చంద్ర పులి, జైపాల్,మల్లయ్య, అన్వర్,రవి,తుమ్మల వెంకటేష్. కాలియా రాజేష్,కాలియ రమేష్, కనకయ్య,శౌరయ్య, ఆంజనేయులు,సత్తమ్మ, చిన్నమ్మ,అనసూర్య,జానమ్మ,జగ్గయ్య,కృష్ణ లాకు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాతో పేదల బతుకులు రోడ్డున పడ్డాయి



-ఆరు గారంటీలను మరిపించడానికే ఈ హైడ్రా డ్రామా

-ప్రభుత్వం వెంటనే హైడ్రాను ఆపాలి

-సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్

వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతో పేదల నివాస గృహాలు కూల్చివేతకు గురై, పేదల బతుకులు చిద్రమవుతున్నాయని హైడ్రాను వెంటనే ప్రభుత్వం నిలిపివేయాలని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ఇండ్లు కోల్పోవడంతో ఎంతోమంది నిరుపేదలు ప్రజలు దిక్కుతోచని స్థితిలో నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి నివసిస్తున్నారని, బంగారము అమ్మి, అప్పులు చేసి రూపాయి రూపాయి జమచేసి ఎంతో కష్టపడి ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. అవసరం లేకపోయినా ఇండ్లు కూల్చేస్తున్నారని వాళ్లకు ఎలాంటి భరోసా కల్పించకుండా నిరుపేదలకు అన్యాయం జరుగుతుంది విమర్శించారు. నిరుపేదల ఇండ్లు కూల్చడం వలన అభివృద్ధి జరగదని నిరుపేదల ప్రజల జీవన విధానము అభివృద్ధి చెందే దిగా ప్రభుత్వం ఆదుకోవాలే తప్ప ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదని అన్నారు. ఆరు గ్యారెంటీలను మర్పించడం కోసమే ఈ హైడ్రా నాటకం ఆడుతున్నారని, ప్రభుత్వానికి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. ఇప్పటికైనా హైడ్రా చర్యలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దత్తప్పగూడెం గ్రామంలో క్లినిక్ లోని లైసెన్స్ లేకుండా 30వేల రూపాయాల మందులు నిల్వ...

యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వెంఠనే తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్, సెప్టెంబర్ 27(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మోత్కూరు మండల పరిధిలోని దత్తప్పగూడెం గ్రామంలో క్లినిక్ లోని శుక్రవారం రోజు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచినటు వంటి మందులను వారు సీజ్ చేశారు. అసలు వివరాల్లోకి వెళితే మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో పోలబోయిన బిక్షపతి లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన మందులను సీజ్ చేయడం జరిగింది. ఇట్టి మందుల మొత్తం విలువ 30వేల రూపాయలు వుందని తెలిపారు. అనంతరం డ్రగ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో లైసెన్స్ లేకుండా ఎవరు మందులు అమ్మకూడదు అని,లైసెన్స్ లేకుండ వారిపై కట్టిన చర్యలు తీసుకుంటాం మని, అక్రమంగా మందులను నిల్వ ఉంచిన పోలబోయిన బిక్షపతిని కేసు ఫైల్ చేశామని ఇట్టి మందులను రామన్నపేట కోర్ట్ లో అప్ప చెప్పడం జరిగింది అన్నారు. ఎవరైనా ప్రభుత్వ లైసెన్స్ తీసుకొని క్లినిక్ లు నిర్వహించుకోవాలన్నారు.

## కొండా లక్ష్మణ్ జయంతి



ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 27,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం స్వాతంత్ర సమరయోధులు ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం,మూడు తరాల ఉద్యమ నాయకుడు,మాజీ మంత్రివర్యులు,శ్రామిక వృత్తి కులాలకు సహకార వ్యవస్థను నిర్మాణము చేసిన,బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత,స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ 109వ జయంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి,శ్రీ తంగళ్ళ సత్తయ్య,జిల్లా నాయకులు వంగరి రఘు,సూరపల్లి శివాజీ,వావిల పెల్లి మాజీ ఎంపీటీసీ, ఆత్మూరి రాములు ముదిరాజ్, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి,ఆత్మూరి గిరి ముదిరాజ్, తదితరులు పాల్గొని,ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలి



వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

గ్రామాభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూయించి సహకరించాలని మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం కోరారు. శుక్రవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్నీ చేపట్టడానికి, అదేవిధంగా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, వీధి దీపాల ఏర్పాటుకు శాసనసభ్యులు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గ్రామంలో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నీ అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బరిశెట్టి వెంకటేశం, జక్కల రోశయ్య, జక్కల ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కొత్త జంగయ్య, జక్కల శ్రీను, జక్కల కృష్ణ, జక్కల నవీన్, ఏలం జనార్ధన్, దుర్గం రాజు, జక్కల ప్రభాకర్, జక్కల కొమురయ్య, దిలీప్ రెడ్డి, కాడిగళ్ల శంకరయ్య, బరిసెట్టి నరసింహ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

వలిగొండ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)


మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇటీవల మృతి చెందిన కూర శివమ్మ మరియు బుచ్చిమల్లు కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున మండల కేంద్రంలోని భాస్కర్ మెడికల్ షాప్ యజమాని, కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బత్తిని సైదులు, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, ఎంఎస్ గౌడ్, బత్తిని నగేష్, గొలుసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన బుడిగే పెంటయ్య గౌడ్

రాజాపేట,సెప్టెంబర్27(నిజంచెపుతాం)

రఘునాథపురం గ్రామానికి చెందిన సకినాల సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి కుటుంబాన్ని తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ పరామర్శించి. 50 కిలోల బియ్యంఅందజేశారు. ఈ కార్యక్రమంలో కటకం గణేష్,బల్ల మహేష్,ఎలిగేటి మధు,వల్లల నరేష్,బొమ్మ నరేష్,గోలి కిరణ్,సకినల సతీష్,బొమ్మ వెంకటేష్, తదితరులుపాల్గొన్నారు.

# వరద భాదితులకు అందరికీ న్యాయం చేయాలి...



(నిజం చెపుతాం )కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి, సెప్టెంబర్ 27

రేషన్ కార్డు ప్రామాణికంగా సర్వే అని కుంటిసాకులు చెప్పి భాధిత కుటుంబాలకు అన్యాయం. వందమంది అనర్హులకు వచ్చినా పర్లేదు కానీ ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరగొద్దు. నిష్పక్షపాతంగా సర్వే చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా సర్వే చేయడంతో భాదితులకు అన్యాయం జరిగింది.

అధికారుల నిర్లక్ష్యానికి గురై నష్టపోయిన భాదితులకు న్యాయం చేయాలని ఆర్డిఓ కార్యాలయం ముందు భాదితుల ధర్నా.

ఇంచార్జి ఆర్డీవో గారికి బాధితులతో కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు.

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదల వల్ల కూచిపూడి గ్రామం అతలాకుతలమైన విషయం విధితమే. అత్యధిక శాతంగా నష్టపోయిన వరద భాదితులకు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారం విషయంలో అధికారులు తప్పుగా సర్వే చేసి భాదితులకు అన్యాయం చేసారని భాదితులతో కలిసి వారి పక్షాన మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు మాట్లాడుతూ వరదల కారణంగా సర్వం కోల్పోయి దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్న భాదితులకు న్యాయం చేయాల్సిన అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహారించాల్సిన అధికారులు తప్పుడు ఆలోచనలతో పని చేసి భాదితులకు తీవ్ర అన్యాయం చేశారని భాదితులకు అండగా నిలవాల్సిన వారు ఇలా చేయడం సిగ్గుచేటని అన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...



బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య


తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27 నిజం చెపుతాం

1969లో ఉవ్వెత్తిన ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సాగిన సుధీర్ఘ ఉద్యమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో సేవలందించారు స్వాతంత్ర పోరాటం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ప్రజా ఉద్యమంలో కొండా నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ఇదే మా ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు తునికి సాయిలు గోపగాని వెంకన్న కొండగడుపుల వెంకటేష్ తడకమళ్ళ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు....

# నూతన అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజు పండగ ఘనంగా నిర్వహించబడును

- **ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో**
- **అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు**
- **లింగాల అయ్యగారు ఇటువంటి వెంకటరమణ శర్మ శాస్త్ర ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల 27 ( నిజం చెపుతాం న్యూస్):



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు 28.09.2024 నాడు 41వ రోజు పండుగ లింగాల అయ్యగారు ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ గారిచే ఎనిమిది గంటల నుండి హెూమాలు అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులందరూ సకాలంలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాను.(నోట్) అయ్యప్ప స్వామి భక్తులు పీటల మీద కూర్చునే దంపతులు ఉంటే ముందుగా ఆలయ కమిటీని సంప్రదించగలరు.28వ తారీకు సాయంత్రం మహా పడిపూజ కోదాడ భరత్ స్వామి చే పాటలు కార్యక్రమం కూడా కలదు . పూజ అనంతరం అల్పాహారం కలదు .29వ తారీకు ఆదివారం ఉదయం అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం కలదు భక్తులందరూ సకాలంలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయగలరని నూతన అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కోరుచున్నాము

# శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



నేరేడుచర్ల 27 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో.

ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినాడు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ముషం నరసింహ, చెరుకుపల్లి నరసింహ మరియు కుల బాంధవులు నక్క శ్రీనివాస్, పాపాని జగన్నాథం సార్, చిలువేరు సోమశేఖర్, గూడూరు చంద్రయ్య, బాలేన కృష్ణ, రెబ్బ రమేష్, నక్క రాంబాబు, ఏలే శివ, చిట్యాల మధు, ఎర్ర మాద శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలోఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.



నేరేడుచర్ల 27 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఈరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ " జయంతి కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈకార్యక్రమంలో చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ , వైస్ చైర్ పర్సన్ అలక సరిత మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

# అంగన్వాడి ఆరవసెంటర్ లో పోషణ అభియాన్ లో మొక్కలు నాటే కార్యక్రమం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 27 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనిఅంగన్వాడి ఆరో సెంటర్ రామపుర%శీ% రోడ్డు లో పోషణ అభియాన్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్య క్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ డి.వెంకటేశ్వర్లు ,హెల్త్ అసిస్టెంట్ జిఎంనర్సయ్యమండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆఫీసర్ సునీత ,వార్డ్ ఆఫీసర్ .గోపినాథ్ , అంగన్వాడీ టీచర్ సరిత ఆశా కార్యకర్తలు యశోద,సునీత, పద్మ ఆయా, గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ లో పెట్టిన హామీ మేరకు. ...



ఆదర్శ రైతు వ్యవస్థను తిరిగి వీధుల్లోకి తీసుకోవాలి. .

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది...రాష్ట్ర ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు కే లింగ యాదవ్ ఆధ్వర్యంలో.

హైదరాబాద్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ఆదర్శ రైతు వ్యవస్థను తిరిగి తీసుకోవాలని గత నాలుగు రోజులుగా వివిధ శాఖల మంత్రులకు కు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కిరాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులుకె.లింగయ్య యాదవ్ సమక్షంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని ఆదర్శ రైతు సంఘంకమిటీ సభ్యులం కలవడం జరిగినది . ఆదర్శ రైతుల వ్యవస్థ గురించి వారు సానుకూలంగా స్పందించినారు ఇట్టి విషయాన్ని మన రాష్ట్రాముఖ్యమంత్రి తో చర్చించి త్వరలో మీకు ఒక ముఖ్య సందేశం ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగినది అలాగే ఈరోజు మన వ్యవసాయ శాఖ మాత్యులు .తుమ్మల నాగేశ్వరరావు ని కలవడం జరిగినది .వారు మన ఆదర్శ రైతుల వ్యవస్థ గురించి అడగడం జరిగినది మీరు గతంలో వ్యవసాయ శాఖ కు ఏ విధంగా పనిచేశారు అని అడగడం జరిగినది .మన వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు ను శ్రీ .తుమ్మల నాగేశ్వరరావుని కలవడం జరిగినది వారు వారి యొక్క పని భారాన్ని వారితో చెప్పడం జరిగినది కావున వారు ఈ ఏఈఓ లనులతో త్వరలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించడం జరుగుతుందని వారు చెప్పడం జరిగినది కావున మన రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు శ్రీ.కె. లింగయ్య యాదవ్ పిలుపు మేరకు తుచ తప్పకుండా హాజరుకావాలని రాష్ట్ర ఆదర్శ రైతు సంఘం ఉపాధ్యక్షులు,అజ్మీర వెంకన్న, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రికలు అందజేత



హుజూర్ నగర్ సెప్టెంబర్27 (నిజం చెపుతాం)

హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లోక కళ్యాణార్థం అక్టోబర్ 27న నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమం ఆహ్వాన పత్రికలను శుక్రవారం మండల విద్యాధికారి సైదా నాయక్, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేందర్ లకు నిర్వహణ కమిటీ సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు యడ్ల విజయ్ లు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల ముఖ్య అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కిత సుదకార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాని దేవి మాతంగి ప్రభాకర్ రావు. ఓరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం



బీసీ నేత ధనుంజయ నాయుడు వెల్లడి

హుజూర్నగర్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

బీసీ ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనంజయ నాయుడు వెల్లడించారు శుక్రవారంనాడు ఆయన హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ...

బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి బీసీ హక్కులను సాధించడమే సంఘము యొక్క లక్ష్యమని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల హక్కులకై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు నిర్వహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాల నిర్మాణం కొరకై బలమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని బలహీనవర్గాల రక్షణకై వివిధ పద్ధతుల్లో ఉద్యమాలు నడిపించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా చట్టసభల్లో వాటాకై నేటికీ ఉద్యమించాల్సిన రావడం దురదృష్టకరమని, చట్టసభల్లో వాటా అంటే 50% రిజర్వేషన్ అమలు కావాలని అని ఇటీవల తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేవలం బీసీలకు 21 స్వీట్లు మాత్రమే ఇచ్చారని అయినా ప్రతి పార్టీ నేత బీసీల కోసమే తమ పార్టీ పాటుపడుతుందని బీసీల అభ్యున్నతే తమ లక్ష్యమని బీరాలు పలుకుతుంటారే తప్ప అమలులో చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. బీసీల ఉద్యమానికి అన్ని పార్టీలు అండగా ఉండాలని అన్ని పార్టీల్లో ఉన్న బీసీలు రాజకీయాలకు అతీతంగాఐక్య ఉద్యమాలు నిర్మించడం ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీమాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వం లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వారి కుటుంబాలను గుండెల్లో పెట్టి కాపాడుకుంటుంది.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం, మంగాపురం గ్రామములో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన "పేరబోయిన నాగరాజు పార్టీ సభ్యత్వము కలిగియున్న కార్యకర్త కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ 2 లక్షల రూపాయల చెక్కుని.. నాగరాజు భార్య అయిన పేరబోయిన మమత గారికి అందజేయడం జరిగింది బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి బీఆర్ఎస్ పార్టీ గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్ నగర్ మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డా కే ఎల్ ఎం రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, మాజి సర్పంచు కీత జ్యోతి రామారావు , మాజీ ఎంపీటీసీ లు శోభన్ బాబు, ఇస్సాకు, మండల నాయకులు మాశెట్టి శ్రీహరి, వెంకటేశ్వర్లు , ఆనంద్ బాబు, యూత్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మాజి మార్కెట్ డైరెక్టర్ పిడమర్తి అంజి, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి నరేష్ , సంక బుడ్డి నర్సయ్య, మంగాపురం గ్రామ మాజి సర్పంచ్ శ్రీమతి పేరబోయిన మల్లేశ్వరి వెంకన్న యాదవ్, ఉప సర్పంచ్ ధరావత్ జగ్గు నిర్మల, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు వెంకన్న కోడి సైదులు జక్కుల వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ నాయకులు..కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్



క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది.

నేరేడుచర్ల 27 (నిజం చెపుతాం న్యూస్): రూరల్

నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె ఉన్నత పాఠశాలలో హుజూర్నగర్ రెవిన్యూ డివిజనల్ స్థాయిలో కబడ్డీ పోటీలు ప్రారంభం కుల, మతాలకు అతీతంగా ఆడే క్రీడలతో స్నేహ బావం పెంపొందుతుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్ దినగ్రామంలో ప్రారంభమైన డివిజన్ స్థాయి బాల, బాలీకల అండర్ -14, 17 కబడ్డీ క్రీడా పోటీలను ఎంఈఓలు సత్యనారాయణ రెడ్డి, చత్రనాయక్, కాటయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు, శారీరక, మానసకి ఆరోగ్యాన్నిచ్చే క్రీడల పట్ల ప్రధాన్యత ఉంటుందన్నారు. ఓ తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. అంతకముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆలరించాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అలక సరిత, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య, వాసవిక్లబ్ సభ్యులు రాచకొండ విజయలక్ష్మి, నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పోలీస్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ గ్రామస్థులు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లంశెట్ల వెంకటేశ్వరరావు,అరబండి రామచంద్రయ్య, పసుపులేటి నర్సింహారావు. శ్రీదర్ క నాగరాజు సిద్ధపంగురామకృష్ణ పరశురాం భార్గవ్ సైదులు డివిజన్ స్థాయిఉపాధ్యాయులు పి. ఈ టి.లు పెంచికల్ దిన్న పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ శ్రేణులు




హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం)

గాంధీభవన్లో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కమిటీ నాయకులు బొల్లు కిషన్ హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ఐఎన్టియుసి హుజూర్నగర్ మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి మాజీ ఎంపీటీసీ చింతిరాల నాగయ్య మీసాల శరత్ బాబు మంద వెంకటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పూడికతీత లేక కాకినాడ నగరంలో పొంగిపొర్లుతున్న మురుగు కాలువలు

## మురుగు డ్రైన్ల అనుసంధానం లేక అవస్తలుపడుతున్న నగర ప్రజలు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:కాకినాడ నగరంలో వీధి కాలువ నుండి రేచర్లపేట రైల్వే డ్రైన్ వరకు మురుగు కాలువలు వర్షాల ప్రభావానికి పొంగి పొర్లుతున్నాయి. రామకృష్ణారావు పేట ప్రాంతంలోని సాడి వారి వీధి, కిలిం వారి వీధి, కొల్లి వారి వీధి జల దిగ్బంధనం అవుతు న్నాయి. రేచర్ల పేట రైల్వే గేటు నుండి కొత్త పేట మార్కెట్ మీదుగా మసీదు వైపుకు వెళ్ళే మార్గాలు, కామేశ్వరీ నగర్ ముంపు కు గరవుతున్నాయి. టుటౌన్ సాయిబాబా గుడి జంక్షన్ బ్రిడ్జి మార్గం నుండి నూకాలమ్మ గుడి మీదుగా రామారావు పేట ఎస్ బి ఐ వరకు మురుగు జలాలు నిండుపోతున్నాయి. సూర్యారావు పేట రామకృష్ణా రావు పేట ప్రాంతాల్లో రోడ్లు విపరీతంగా ఎత్తు చేయడం వలన మెయిన్ రోడ్ లోని ఆర్ అండ్ బి కల్వర్టు వెడల్పుగా నిర్మించక పోవడం వలన కొత్తపేట మార్కెట్ బ్రిడ్జి దిగువన రోడ్ సెంటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టి, రేచర్ల పేట రైల్వే డ్రైన్ కు కలపక పోవడం వలన జల దిగ్బంధనానికి చిన్నిపాటి వర్షానికే నిరంతరం గురవుతున్నాయి. లోతట్టు వీధులు జలమయం అవుతున్నాయి. వీధుల్లో కల్వర్టులు నిర్మించకపోవడం వలన నీటి మడుగులు ఏర్ప డుతున్నాయి. పెద్ద మార్కెట్ ప్రాంగణం యావత్తూ చెరువును తలపిస్తోంది. సాయి బాబా గుడి వీధి సెంటర్ మార్కెట్ రోడ్డు మురుగు జలాలతో నిండి పోతోంది. సంత చెరువు జంక్షన్ నాలుగు వైపులా సినిమారోడ్డులో నీరు పెద్ద ఎత్తున నిలిచిపోతున్నది. జవహర్ వీధిలో పెట్రోల్ బంక్ నుండి ఎం ఆర్ ఎఫ్ షోరూం వరకు తీవ్రంగా నీరు నిలిచి పోతున్న దుస్థితి వుంది.

సినిమారోడ్ లోని మున్సిపల్ కార్యాలయం కల్పన సెంటర్ వరకు జల దిగ్బంధనం ఏర్పడుతోంది. ఇండ్ల నిర్మాణ సామాగ్రి వదిలివేయడం వలన పలు ప్రాంతాల్లో డ్రెయిన్లు మూసుకు పోతున్నాయి. వైరల్ వ్యాధులు ప్రబలిన



సమయంలో మురుగు జలాలు నిలిచిపోవడం వలన అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలువల మీద చేపట్టిన అక్రమ నిర్మా ణాల వలన నిరుదిగే డ్రెయిన్స్ ప్రయోజనం కాన రావడంలేదు. సంత చెరువు చుట్టూ ఆక్రమణలు పెరిగిపోవడం డ్రైన్ నిర్మాణం లేకపోవడం వలన పెద్ద మార్కెట్ ముంపుకు గురవు తోంది. సినిమా రోడ్ లోని వన్ టౌన్ వద్ద ఉప్పుటేరు కు కలిసే విధంగా డ్రైన్ నిర్మాణం లేకపోవడం వలన చేపల మార్కెట్ వద్ద సులబ్ కాంప్లెక్స్ కు కలపడం వలన వర్షం నీరు వేగంగా ప్రవహించడం లేదు. రేచర్ల పేట రైల్వే డ్రైన్ చీడీల పోర డ్రైన్ ఇంద్రపాలెం లాకుల నుండి ఏటి మోగ ఎర్ర రోడ్డు వరకు వున్న ఉప్పుటేరు కెనాల్ క్లియరెన్స్ లేక సమీప ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. గొల్లపేట, కచేరీ పేట, వేంకటేశ్వర కాలనీ, పద్మనాభ నగర్, నాగరాజు పేట, కుంతీ దేవి పేట దాల్ మిల్ ఏరియా ల్లోకి నీరు అధికంగా చేరుతోంది. మహాలక్ష్మీ నగర్ రోడ్డులో మేజర్ డ్రైన్ నిర్మాణం లేక జగన్నాధపురం నుండి తరలు తున్న మురుగునీరు తూరంగి గ్రామంలో నిలిచిపోతోంది. బ్యాంకు పేట సత్యప్రసన్న నగర్ సూర్యనారాయణ పురం ప్రాంతాల్లో రైల్వే డ్రైన్ నిర్వహణ కొరవడటంతో నీరు నిలబడిపోతోంది. జగన్నాథ పురం కోమలి మార్కెట్ పెద్ద మార్కెట్ చిన్న మార్కెట్ నరసింహం రోడ్ మార్కెట్లు ముంపు జలాల్లో తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. సామర్లకోట కాకినాడ కెనాల్ రెండు వైపులా గుర్రపు డెక్క, డెబ్రిస్ గృహ నిర్మాణ వృధా సామాగ్రి, ఆసుపత్రుల సర్జికల్ వ్యర్థాలు, ఖాళీ కొబ్బరి బోండాలు ఎక్కు వయ్యి వర్షం నీరుతో రోడ్డెక్కిన పరిస్థితి కనిపించింది. కెనాల్ వెడల్పు 40శాతం కుచించుకుపోవడం వలన నీరు ప్రవహించే వేగం సరిపడక సమీప ప్రాంతాల్లో రోడ్డెక్కుతోంది. మేడలైన్ వంతెనకు అనుమతులు లేక నిలిచిపోయినప్పటికీ కెనాల్ ప్రవాహానికి అడ్డగోలుగా వుండడం వలన నీటి ప్రవాహం తొక్కిపెడుతోంది. చుట్టు పక్కల వీధులను ఎత్తు చేయడం వలన అకారణంగా నీరు నిలబడిపోతున్న వీధులను గుర్తించి ఎత్తు చేయాలని, వీధి కల్వర్టులు ఎత్తు చేసి నిర్మించాలని, డ్రైన్స్ పునః నిర్మాణం చేయాలని కాకినాడ నగర సంబంధిత ఏరియాలకు చెందిన స్థానికులు కోరుతున్నారు. సినిమా రోడ్ లో వీధి స్తంభాలకు ప్రమాద కరంగా నిలువెత్తు ఫ్లెక్స్ ఫ్రేం లు కట్టడం వలన నీటి దిగ్బంధనంలో వాహన చోదకులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలువల్లో పూడికలు పూర్తి స్తాయిగా నగర వ్యాప్తంగా చేపట్టక పోవడం వలన, కొన్ని చోట్ల తీయించిన పూడికలు తరలించక పోవడం వలన, వర్షం పడినప్పుడు కాలువల్లో మురుగు నీరు రోడ్ల మీదకు వచ్చి ఇండ్ల వాకిళ్ళు కొట్టుకొచ్చిన టాయిలెట్స్ వ్యర్థాలతో సందుల్లో మార్గాలు నాచు పేరుకుని బురద మయంగా తయారవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నగరంలో ముంపు నివారణకు యాక్షన్ ప్లాన్ చేప ట్టాలని, ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించాలని, కాకినాడ సిటీ ఎమ్మెల్యే, రూరల్ ఎమ్మెల్యే, కాకినాడ ఎంపీ తగు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరప్రజలు కోరుతున్నారు.

# దేవర సినిమా విడుదల సందర్బంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ కు పాలభిషేకం




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:జిల్లా కేంద్రమైన కాకినాడలో థియేటర్ ల వద్ద దేవర సినిమా విడుదల సందర్భంగా జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానులు టపాసులు కాల్చి, ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసి తమ అభిమాన నటుడిపై అభిమానం చాటుకున్నారు. థియేటర్ ల వద్ద ఎక్కడికి, అక్కడ అభిమానుల కోలాహలం కనిపించింది. కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం, దోమాడ గ్రామంలో శుక్రవారం జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా విడుదల సందర్భంగా ఎన్టీఆర్ వీర అభిమాని ముదపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పెక్సీ కు పాలాభిషేకం నిర్వహించి అనంతరం బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ దేవర సినిమా శుక్రవారం విడుదలై బ్లాక్ బస్టర్ అవ్వడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు చూడవలసిన సినిమా అని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు కొండలరావు, బండారు నారాయణరావు, మన్నల సూర్యనారాయణ, వాసంశెట్టి సత్తిబాబు, పబ్బినీడి గంగాధర్, చల్లా వీరబాబు, దార శీను, అలుగోజుశ్రీనివాస్, మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# 4నెలలనిరుద్యోగ భృతి రూ.507కోట్ల 268లక్షలు విడుదల చేయాలి :పౌరసంక్షేమ సంఘములి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 6లక్షల 16 వేల 689 మంది నిరుద్యోగు లకు కూటమి ప్రభుత్వం అందిస్తామన్న నిరుద్యో గ భృతి కోసం ఎదురు చూస్తున్నారని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. దేశంలో నంబర్ వన్ నిరుద్యోగ స్థానంలో వున్న ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం నుండి విడి పోయిన తరువాత ప్రత్యేక హెూదా లేక పోవడం వలన పారి శ్రామిక ప్రగతి కుంటు పడి నిరుద్యోగం రేటు ఎక్కువయ్యిందన్నారు. ఉద్యోగం పొందలేని నిరుద్యోగ పౌరులందరికీ కూటమి ప్రభుత్వం నెలకు రూ. 3వేల రూపాయల ఆర్థిక భృతిని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ ద్వారా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తామన్న ఎన్నికల హామీ ప్రకారం రాష్ట్ర యువత స్వతంత్రంగా జీవించేందుకు తోడ్ప డాలన్నారు. హామీ ప్రకారం ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అక్టోబర్ నాటికి ప్రతి నిరుద్యోగికి రూ. 15వేల వంతున 5నెలల నిరు ద్యోగభృతి ఇవ్వాల్సి వుందన్నారు. నెలకు రూ.185కోట్ల 67 లక్షల నిరుద్యోగ భృతి గ్రాంటు మంజూరు చేయాల్సి వుందన్నారు. 4నెలల కాలంగా ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి బకాయి రూ.507 కోట్ల 268 లక్షల బకాయి విడుదల చేసి యువత కు ప్రభుత్వం భరోసా ప్రకటిం చాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు కోరారు. 6నెలల వ్యవధి లో నిర్వహిస్తామన్న డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నిరుద్యోగ బృతికి చెందిన ప్రణాళిక కేవలం పేద విద్యా ర్థుల అప్లికేషన్లకు పరి మితం చేయడం వలన అసహనం ఏర్పడిందన్నారు. నిరుద్యోగ భృతిని ధనిక పేద తారతమ్యం లేకుండా వారి విద్యార్హతలను గౌరవించి ఇవ్వాలని పౌరసంక్షేమ సంఘము కన్వీనర్, సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సంపర విద్యార్థులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (నంవర)సెప్టెంబర్ 27..నిజం చెపుతాం న్యూస్..కాకినాడలో జిల్లా క్రీడా మైదానంలో గురువారం జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికల్లో హ్యాండ్ బాల్ మరియు స్విమ్మింగ్ లో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంపర విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రిమూర్తులు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ హ్యాండ్ బాల్ విభాగంలో... మొకమాటి ఆజ్య అండర్ -14,సలాది దివ్య దుర్గ అండర్ -17 విభాగంలో, అలాగే స్విమ్మింగ్ విభాగంలో.. అండర్ -17కేటగిరీలో పిల్ల లక్ష్మణస్వామి,యెరుబండి రాము ఎంపికయ్యారని తెలిపారు.వీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం తరపున గుంటూరు మరియు పల్నాడు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు తెలియజేశారు.ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ మట్ట రామఅయ్యన్న,పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీ గ్రంధి రామకృష్ణ, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు అభినందించారు

# నేషనల్ లెవెల్ కో-కో పోటీలకు ఎంపికైన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)సెప్టెంబర్ 27..నిజం చెపుతాం న్యూస్

మోడరన్ జి.ఆర్. సి. జూనియర్ కాలేజీలో బైపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న ఎన్.ఎస్. ఆర్.ఎస్.సాయిదేవి కో-కో ఆటలో నేషనల్ లెవెల్ కి సెలెక్ట్ అయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... సాయిదేవి జాతీయ స్థాయిలో కూడా మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సాయిదేవిని అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.

# స్టేట్ లెవెల్ పోటీలకు సెలెక్టయిన మోడరన్ హైస్కూల్ విద్యార్థులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)సెప్టెంబర్ 27..నిజం చెపుతాం న్యూస్.. మోడరన్ హైస్కూల్ లో చదువుతున్న కె. హర్ష, జి. రామదుర్గ ప్రసాద్ బాస్కెట్ బాల్ నందు ఐ. చైతన్య వాలిబాల్ నందు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా సెలెక్టయిన విద్యార్థులను అధినేత జి. వి.రావు, అకడమిక్ డైరెక్టర్స్ ఆర్. వీర్రాజు చౌదరి, ఆర్ ఉమాదేవి, హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, పిఈటీ విజయ్,మోడరన్ స్టాఫ్ అభినందించారు.

# అడాలి వ్యూ పాయింట్ ప్రారంభం



ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

పార్వతీపురం, సెప్టెంబరు 27(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అడాలి వ్యూ పాయింట్‌ను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలసి ప్రారంభించారు. అడాలి వ్యూ పాయింట్ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాలలో ఒకటి. జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక ప్రాంతంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలోచించింది. సీతంపేట ఐటీడీఏ రూ.1.56 కోట్లతో అడాలి వ్యూ పాయింట్, కిచెన్ కమ్ బ్రేక్‌ఫాస్ట్ ఏరియా నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, రైలింగ్, పాత్ వే, నైట్ క్యాంపింగ్ ఏరియాకు లాన్ గ్రాస్ ఫ్లోరింగ్, ల్యాండ్‌స్కేపింగ్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది. కార్పెట్ గ్రాస్ మరియు ప్లాంట్‌లతో, వ్యూ పాయింట్‌కి బిటి రోడ్డు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాలను మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం శ్రద్ధ వహిస్తోందన్నారు. రూ.4 కోట్లతో ట్రైబల్ మ్యూజియం, రూ.27 కోట్లతో జగతిపల్లి రిసార్ట్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు మరెన్నో పర్యాటక ప్రదేశాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. పర్యావరణ హితంగా, ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి యస్వంత్ కుమార్‌రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, టూరిజం అధికారి ఎన్ నారాయణరావు, గిరిజన సంక్షేమ ఇఇ ఎస్ సింహాచలం, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం అన్నా దొర, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణి, అడాలి వ్యూ పాయింట్ ప్రతినిధి విజయ్, స్థానికులు ఎస్ ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు మరియు పాలోఅప్ చికిత్సలు



పార్వతీపురం సెప్టెంబరు 27(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో గత వారం శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఈ రోజు వారంతర చికిత్సలు ఆరోగ్య కేంద్రంలో 10 మందికి నేత్ర తనిఖీలు నేత్ర వైద్య నిపుణులు డా రామకృష్ణ మరియునేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి నిర్వహించారు. దృష్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఏమి ఆహారం తీసుకోవాలి తదితర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే శుక్రవారం రాష్ట్రం లో ఇటీవల జరిగిన ఆరోగ్య సురక్ష కంటి వెలుగు కార్య క్రమం లో బాగంగా కురుపాం , గుమ్మలక్ష్మిపురం మండలం పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలు లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం ఈ రోజు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరం కి తరలించి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అందత్వ నివారణ సంస్థ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమం లో కంటి వైద్యసహాయకులు లక్ష్మణరావు ,ఆరోగ్యమిత్ర రజని మరియుఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే మంచి పర్యాటక ప్రదేశాలు మన జిల్లాలోనే పర్యాటకాభివృద్ధి మనందరి భాద్యత

సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్




నిజం న్యూస్ అల్లూరి జిల్లా న్యూస్ పాడేరు, (సెప్టెంబర్ 27:) దేశంలోనే కాదు ప్రపంచంలోనే మంచి పర్యాటక ప్రాంతాలు మన జిల్లాలో ఉన్నాయని, వాటి అభివృద్ధికి మనందరం భాద్యత తీసుకోవాలని పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురష్కరించుకుని కలక్టరేట్ సమావేశ మందిరంలో పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ముస్సోరిలో ఐఎఎస్ అకాడమీలో శిక్షణ పొందడం జరిగిందని, అక్కడి కంటే ఇక్కడ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, చుట్టూ పచ్చని చెట్లు, మంచు అందాలు, గిరిజన సంస్కృతీ, సంప్రాదాయాలు మంచి అనుభూతిని కలిగించాయని ప్రక్రుతి రమణీయత ఆకట్టుకుందని వెల్లడించారు. పర్యాటక అభివృద్ధికి ఇక్కడ అనుకూల వాతావరణం ఉందని, పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉఫాది అవకాశాలు లభిస్తాయని అటువంటి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి మనందరం భాద్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ సభ్యులు కిల్లు రమేష్ నాయిడు, ఎంపిటిసి విజయలక్ష్మి, అనంతగిరి సర్పంచ్ రమణమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి పి. రమేష్ కుమార్ రాజు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అప్పారావు, టూరిజం ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కె. రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎం.వి.ఆర్ నియామకంపై అభినందనలు తెలిపిన జీ.కే వీధి నాయకులు



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.కే వీధి( సెప్టెంబర్ 27) :- అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజును నియమించడం పట్ల గూడెం కొత్త వీధి మండల వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, లక్కవరపేట ఎంపీటీసీ మోట్టడం సత్యనారాయణ,గూడెం కొత్త వీధి నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. పార్టీకి నమ్ముకున్నందుకు తన విధేయతకు విశ్వేశ్వర రాజుకు జిల్లా అధ్యక్షులు పదవి వరించిందని, పార్టీని నమ్ముకుంటే జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ గుర్తిస్తారని,ఇకనుండి మండల కేడర్ అంతాను ఏకతాటి కి వచ్చి విశ్వేశ్వర రాజుకి తో కలిసి పని చేస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తగ్గి సంజీవరావు,చల్లా నరేష్, సచివాలయ కన్వీనర్ శిరిబాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళపాలెం గ్రామంలో "పొలం బడి



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా, (సెప్టెంబర్ 27)

గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మంగళ పాలెం గ్రామంలో ఈరోజు జీకే వీధి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు నెలలో జరిగిన పంటకు నష్టం వరి 214.24 హెక్టార్లు , రాగి 0.51 హెక్టార్లు 867 రైతులు కి నష్టం జరిగినట్లు ఇవ్వమైనదీ దీనికీ 53.64 లక్షల రూపాయల నష్టపోయిన రైతుల ఖాతాలు జమ అవుతున్నట్లు జీకే వీధి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు

## ఐటీడీఏ లో కాల్ సెంటర్ ఏర్పాటు



కాల్ చేస్తే అంబులెన్స్ ఏర్పాటు

ఐటీడీఏ పీవో వి అభిషేక్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (సెప్టెంబర్ 27 )గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర వైద్య సేవలు పొందడానికి ఐటిడిఏ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు . పాడేరు ఐటిడిఏ పరిధిలోని ఉన్న 120 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర సమయంలో వైద్య సదుపాయాలు కల్పించడానికి కాల్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి పిఓ అభిషేక్. . 24 గంటలు అందుబాటులో కాల్ సెంటర్ ల్యాండ్ లైన్ నెంబర్ 08935 251 737, లేదా మొబైల్ నెంబర్ 63039 21374


## జీకే వీధి సచివాలయంలో గ్రామసభ



ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 27) గూడెం కొత్త వీధి మండలంలో గల గ్రామ సచివాలయంలో ఎంపీడీవో ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగినది గ్రామసభలో ముఖ్యమైన మూడు అంశాల వాటిలో ముఖ్యంగా స్వర్ణాంధ్ర ఎట్ ది డాట్ 2047,స్వచ్ఛతాహి సేవ మీద,అలాగే వంద రోజులు కార్య చరణ ప్రణాళిక మీద కూడా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో జీకే వీధి ఈవో పి ఆర్ డి పాపారావు, సెక్రెటరీ శ్రీనివాస్, పంచాయతీ సర్పంచ్,సుభద్ర, ఉమ్మడి కూటమి నాయకులు టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ అలాగే సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తదితరులు విజయవాడ పార్టీ సెంట్రల్ కార్యాలయంలో శుక్రవారం కలవడం జరిగింది. అత్యంత ప్రతిష్టాత్మక ది రాజమండ్రి ఛాంబర్ ఎన్నిక, జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నిక ఏకగ్రీవమైన నేపథ్యంలో ఛాంబర్ అధ్యక్షులు తావ్వా రాజా, జాంపేట బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్, అలాగే యిన్నమూరి దీపు, మండవల్లి శివ, రొబ్బిశేఖర్ తదితరులు చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

# భారత దేశంలో మతోన్మాదం తిరుపతి విషయంలో రెచ్చ గొడతారా...?



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:ఆచారాలకు అడ్డంగా, మతోన్మాదులు

శ్రీవారి దర్శనం లో జరిగిన లడ్డు విషయంలో, కుల, మత, భేద తార తమ్యాలు లేకుండ గోవింద నామ స్మరణతో తిరుపతి చేరుకొని దర్శనం చేసుకొని వస్తుంటే, రాజకీయంగా జరుగుతున్న దుర్గంధం పూసుకొని కొందరు వ్యక్తులు మసీపూసి మారేడుకాయ చేసి మతోన్మాదం రెచగొట్టిన విషయం సత్యం కాదా..?మాజీ సి ఎం కు మోకాలడ్డుతున్న తీరు రాజ్యాంగ వ్యతిరేకం అని,సుప్రీం సుమోటోగా జోక్యం వహించాలని, స్వతంత్ర ప్రతిపత్తి దర్యాప్తు సంస్థల ద్వారా కల్తీ లడ్డు నిగ్గు తేల్చాలని, తిరుమల తిరుపతి పాదయాత్రికుడు స్వయంభు కాకినాడభోగి గణపతి పీఠం ఉపాసకులు ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మతాల మధ్య అగాధాలు నెల కొల్పడం వలన సర్వ సమానత్వం మంట గలుస్తుందన్నారు. భారత రాజ్యాంగం ఇందుకు అంగీకరించదన్నారు. హిందూ, ఇస్లాం, క్రైస్తవ మత సంప్రదాయాలను గౌరవించే ప్రతి ఒక్కరూ భారత దేశంలో గుడి మసీదు చర్చిలకు వెళ్ళే హక్కు ప్రతి ఒక్కరికీ వుందని పేర్కొన్నారు. తిరుపతికి ప్రతిపక్షంగా ముఖ్యమంత్రి గా వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి వున్నప్పుడు గాని గతంలో ప్రతిపక్షంగా ముఖ్యమంత్రిగా జగన్ వున్నప్పుడు గాని సుప్రీం కోర్టు జడ్జి భారత రాష్ట్రపతి ప్రధాని మున్నగు వారితో వెళ్ళినప్పుడు గాని అడ్డు తగలని డిక్లరేషన్ మాజీ సిఎంగా మారిన తరువాత కుట్రపూరిత కల్తీ లడ్డు ఎపిసోడ్ తో అగాధాలు సృష్టించడం పట్ల ప్రజల్లో అసహనం వుందన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం విషయం లో ఏర్పడిన ప్రతిష్టంభన పట్ల సుప్రీం కోర్టు సుమోటోగా పరిష్కరించాల్సిన పరిస్థితి వుందన్నారు. అధికార ప్రతి పక్ష పార్టీలు పాలన పట్ల ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ఇక నైనా దృష్టి సారించాలని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు హితవు పలికారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయన్నారు. తిరుపతి లడ్డూ లో కల్తీ ద్వారా పంది కొవ్వు, చేప కొవ్వు వుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేని స్వతంత్ర ప్రతిపత్తి దర్యాప్తు సంస్థల ద్వారా నిర్ధారణ చేసి బాధ్యు లందరి పైనా కఠిన చర్య లు తీసుకోవాలన్నారు. రాజకీయ రగడగా తిరుమల శ్రీవారిని కేంద్రీ కృతం చేయడం ప్రపంచ వ్యాప్తంగా అమంగళకరమని రమణరాజు పేర్కొన్నా రు. హిందూ మత ఆచారాలను గౌరవించే వారికి మోకాలడ్డటం, ప్రజల మనోభావాలు దెబ్బతీయడం అని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రజల మనోగతం గోవిందుని విషయంలో రాజకీయాలకు సాంప్రదాయలను తాకట్టు పెట్టలేమని తెలిపారు

## బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



అక్రమ బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా

... తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

తూర్పుగోదావరి జిల్లా (గోకవరం)సెప్టెంబర్ 27..నిజం చెపుతాం న్యూస్...

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు, అమ్మకాలు జరిగే ప్రదేశాలను పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా పోలీస్ ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భద్రత చర్యలు తీసుకుంటున్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణదారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలని, బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలని, దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ దుకాణం వద్ద అగ్నిమాపక యంత్రాలు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలన్నారు. మైనర్లను బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టుకొనరాదని, లైసెన్సు కలిగి ఉన్న విక్రయదార్లు, లైసెన్సు లేని వ్యాపారులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా రహస్యముగా మంది గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని, నిల్వ ఉంచినట్లు గాని, విక్రయిస్తున్నట్లు గాని సమాచారం ఉన్నచో పోలీసు వారికి వెంటనే 112 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడును అని జిల్లా ఎస్పీ అన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి ఆధ్వర్యంలో వధు వరులకు పెళ్ళి కానూక




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:కిర్లంపూడిమండలం సోమవరం గ్రామానికీ చెందిన వీధి కొండలరావు, రఘుపతి దంపతుల కుమార్తె నాగమణి, నాగరాజు ల వివాహం శుక్రవారం సోమవరం గ్రామంలో జరిగింది. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధువు తల్లిదండ్రులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల మణి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, దీని కోసం వారం రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, మండల పార్టీ అధ్యక్షులు చదరం చంటి బాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, గ్రామ సర్పంచ్ జ్యోతుల మహాలక్ష్మి, గ్రామ టిడిపి అధ్యక్షులు మంచి కంటి శ్రీను, కాళ్ల వెంకటేష్, గంగిరెడ్ల దొరబాబు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ గద్దె మారుతి, తోలేటి సూర్యనారాయణ, పుర్రె సూరన్న, ఉదయ భాస్కర్, గద్దె వెంకటరమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలువలు జోడింపుతో మెరుగైన ఆర్థిక లబ్ది



– నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్ 27

:- ముడి వస్తువులకు విలువలు జోడింపు ద్వారా నాణ్యత పెరగడమే కాకుండా మెరుగైన ఆర్థిక లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. శుక్రవారం న్యూ డిల్లీలోని ది పార్క్ హొటల్ లో స్పైసెస్ బోర్డు మరియు ఐక్యరాజ్యసమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ కు కలెక్టర్ హాజరయ్యారు. వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ, సమర్థవంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం, మంచి పరిశుభ్రత పద్ధతులలో సుగంధ ద్రవ్యాలైన మిరియాలను సరైన పక్వ స్థితిలో సేకరించాలని, సేకరించిన మిరియాలను అదేవిధంగా అమ్మడం కాకుండా దానికి అదనపు విలువలు జోడించాలని సూచించారు. రైతులకు ఎటువంటి శాస్త్రీయ బ్యాకప్ లేక పోవడం వల్ల ఎక్కువగా ఇతరులపై దళారులపై ఆధారపడుతున్నారని చెప్పారు. మిరియాలను గ్రేడింగ్ చేయడం, ఆకర్షనీయంగా పేక్ చేయడం, ఒక బ్రాండ్ పేరు ముద్రించడం, తదితర విలువలు జోడించడంతో వాటి మార్కెట్ సులభతరం కావడమే కాకుండా చిన్న-స్థాయి ఉత్పత్తిదారులకు, ముఖ్యంగా మన గిరిజన వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వినియోగదారుల ఆరోగ్యం మరియు జీవనోపాధిని మెరుగుపరుస్తుందని, ఇన్‌పుట్ ధరను తగ్గిస్తుందని, ఎగుమతి మార్కెట్‌ను ప్రోత్సహిస్తుందని, ఓవర్‌హెడ్‌లను తగ్గిస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో తెలీకుండానే మిరియాలు కోట్ల రూపాయలలో వ్యాపారం జరుగుతున్నందున మిరియాల కోసం స్పైస్ బోర్డు ద్వారా ఎండ్ టు ఎండ్ సంస్థాగత మద్దతు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు.

## సనాతన ధర్మం అంటే అంత చులకనా



– కనీస జ్ఞానం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డమా

– పవన్ కళ్యాణ్ చేసిన పనిని సైతం విమర్శించడమేమిటి

– తిరుమల లడ్డూకు అపచారంపై తీవ్రంగా స్పందించిన డా. సత్యభామ రాయవరపు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27: సనాతన ధర్మం అంటే ఏమిటో, దాని విలువలేమిటో తెలుసుకోకుండా ఎవరికి వాళ్ళు ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం శోచనీయమని రాయవరపు చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మహిళా సంఘం అధ్యక్షురాలు,కళావేదిక అధినేత డా సత్యభామ రాయవరపు అన్నారు. తిరుమల లడ్డూ వివాదంపై ఆమె స్పందిస్తూ, ఇంటనీఛానికి ఒడిగట్టిన వ్యవహారాన్ని వెలికితీస్తే,విమర్శలు గుప్పించడమేమిటని నిలదీశారు. లడ్డూకి గల పవిత్రత దెబ్బతీసి, అపచారం చేయడం గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ఆలయమెట్లు కడిగితే కూడా విమర్శించడమేనా అని ఆమె ప్రశ్నించారు. అసలు ఈదేశంలో పుట్టి సనాతన ధర్మం గురించి ఇష్టారీతిలో మాట్లాడ్డానికి నోరెలా వస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడానికి ఎంతో త్యాగం చేసిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి పోరాడుతుంటే రాజకీయాలు చేయడం, ఇష్టం వచ్చినట్లు గెంతడం, నోరు పారేసుకోవడం తగునా అని డా సత్యభామ ప్రశించారు. ఎవరెన్ని మాటలు మాట్లాడుతున్నా అలు పెరుగని పోరాటం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యదక్షత అమోఘమని ఆమె ప్రశంసించారు. సనాతన ధర్మాన్ని నిలబెట్టమని అడుగుతుంటే,ఓట్లు అడుగుతున్నట్లు గా రాజకీయం చేయడంలో అర్థం ఏమిటని ఆమె ప్రశ్నించారు. పవన్ చేస్తున్న పోరాటం ఎవరికోసం. మనదైన సనాతన ధర్మం కోసమే కదా. ఆయన చేసే పోరాటం ఆయన ఇంటికోసమో, ఒంటికోసమో కాదు కదా. మనకోసమే కదా. అయినా ఇంకా విమర్శలేమిటి, పక్క వాడి గురించి ఆలోచించలేని ఈరోజుల్లో అన్ని మతాల పట్ల సమభావం ఉండాలని, సౌభ్రాతృత్వం ఉండాలని పవన్ కళ్యాణ్ ఆరాటపడితే తప్పు బట్టడం దారుణం తప్పు జరిగింది. కనుక పోరాడుతున్నారని గ్రహించకుండా విమర్శిస్తూ పోతే ఎలా అని డా సత్యభామ మండిపడ్డారు. తిరుమల శ్రీవారి పవిత్రతకు విఘాతం కల్గి, లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన ఘోర అపచారానికి ఆ నారాయణుడే, ఆ వెంకటేశ్వరస్వామే స్పందించి పవన్ కళ్యాణ్ రూపంలో గళం విన్పిస్తున్నట్లుగా ఉందని ఆమె అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ ఆవేదన అర్థం చేసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడేస్తే పోతుందని అనుకోవడం పొరపాటేననని డా.సత్యభామ అన్నారు. భగవంతుడి ముందు గుప్పిగంతులు వేస్తే ఆటలు సాగబోవని గ్రహించాలన్నారు. సనాతన ధర్మం పరిరక్షణ కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి మనమంతా బాసటగా నిలవాలన్నారు.ప్రతి మహిళ కూడా సనాతన ధర్మ రక్షణ కోసం నడుంకట్టుకుని నిలబడాలని ఆమె అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు, జీవన్ జ్యోతి, సురక్ష యోజన భీమా చేయించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు, జీవన్ జ్యోతి, సురక్ష యోజన భీమా చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అంజనగిరి, పాన్గల్, బండపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాలను పరిశిలించడంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాటశాల పనులు పూర్తి అయిన వాటికి మెజర్మెంట్ బుక్ సిద్ధం చేసి సోమవారం లోగా ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారా లేదా? జీవన్ జ్యోతి, సురక్ష యోజన వంటి భీమా పాలసీలు పూర్తి అయ్యాయ లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం అక్టోబర్ 2వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మల్టి పర్పస్ వర్కర్లకు వైద్య వైద్య పరీక్షలు, భీమా పాలసీలు చేయించి బ్యాంకు అకౌంటుకు అనుసంధానం చేయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలక్టర్ ఆదేశించారు. శుక్రవారం పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల ఈ. డి.డి. రిజిస్టరు, త్రైమాసిక ఏ.ఎన్.సి. చెకప్, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. లేబర్ రూమ్ ను పరిశీలించిన కలక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. బండ పల్లి గ్రామాన్ని సందర్శించిన కలక్టర్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందని మండల విద్యా అధికారిని ఆదేశించారు. అనంతరం డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన కలక్టర్ వర్షాకాలం అయ్యే వరకు ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పానగల్ ఎంపీడీఓ గోవింద రావు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి పౌరుడు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27కొండా లక్ష్మణ్ బాపూ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ,వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం చైర్మన్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి,మలి విడత ఉద్యమంలో కొండా లక్ష్మణ్ నిస్వార్థంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కొరకు తన స్వంత ఇంటిని కార్యకర్తల సమావేశం కొరకు కేటాయించిన నిశ్వార్ధపరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్,బి.సి. సంక్షేమ శాఖాధికారి బి.సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు,బి.సి. పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్, కోళ్ల వెంకటేష్,యం.దేవన్న నాయుడు,పద్మశాలి సంఘం నాయకులు సతీష్ యాదవ్, జే.వెంకట్రములు,శ్రీనివాసులు, సత్యనారణ, రాములు బాలస్వామి శ్రీనివాసులు తదితరులు పాల్గొనీ నివాళులర్పించారు.

# ప్రశస్త యాప్ పై అవగాహన కార్యక్రమం



(నిజం న్యూస్) గోపాల్పేట్ మండల్ బ్యూరో సెప్టెంబర్ 27 మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రశస్త యాప్ పై అవగాహన సదస్సు ను శుక్రవారం గోపాల్పేట ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ గారు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల వైకల్యాన్ని గుర్తించి అవసరమైన చికిత్స అందించి వారు కూడా సాధారణ విద్యార్థుల వలె బోధన అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొని జీవితంలో ముందుకు వెళతారని సూచించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని పాఠశాల యుడేస్ కోడ్ ఈమెయిల్ తో లాగిన్ అవ్వాలని సూచించారు యాప్ ద్వారా ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వైకల్యానీ గుర్తించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమాకాంత్ గారు ఆర్పీ శేఖర్ , నరేష్, సిఆర్పి శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

# వనపర్తి జిల్లాలోని విశేషమైన, పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది

## - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు.




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27 శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో వనపర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదనపు కలక్టర్ ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శ్రీరంగాపూర్, పామాపురం, చంద్రగడ్, పానగల్ కోట, ఖిల్లా ఘనపూర్ కోటలు ఉన్నాయని, అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. సోషల్ మీడియా ద్వారా, స్నేహితులకు చెప్పడం ద్వారా ఒక ప్రాంతం ప్రాచుర్యం పొందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని, తమ ఇంటి ఆవరణ, పరిసరాల్లో చెత్త వేయకుండా చెత్త బుట్టలోనే చెత్త వేసే విధంగా చూడాలని విద్యార్థులను సూచించారు. పరిసరాల పరిశుభ్రత పర్యాటక రంగంతో ముడిపడి ఉంటుందని అన్నారు. ప్రాంతం పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా టూరిజం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కస్తూరిబా విద్యాలయ ఎస్. ఒ లోహిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జి.పి.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారు

## - అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీశ్ యాదవ్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27వనపర్తి జిల్లా విద్యా వ్యవస్థ కొరకు ఉపాధ్యాయులు ప్రార్థన వేళలకు వెళ్లడం గురించి,జిల్లా అధికార యంత్రాంగం నూతనంగా ఏర్పాటు చేసిన జి.పి.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు గురి కావడం జరుగుతుందని. వెంటనే ఇవాళ ఆ విధానం మార్చాలని అఖిలపక్ష ఐక్యవేదిక ముందుకు వచ్చి ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినీల యొక్క వ్యక్తిగత ఫోటోలు బహిర్గతం కావడంతో పాటు అనేక ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని. ఈ విధానం రాష్ట్రంలో ఎక్కడ లేదని, దీనికి ప్రత్యామ్నాయంగా వేరే విధానాన్ని అమలు చేసి పర్యవేక్షణ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరుగింది. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి తమ వ్యక్తిగత ఫోటోలు కాకుండా టీచర్లు క్లాస్ రూమ్ లో ఉండే విద్యార్థి, విద్యార్థినీల గ్రూప్ ఫోటోలు తీసి పంపించవలసిందిగా సిఫారసు నోటు డీ.ఈ.వో గారికి రాయడం జరిగింది. కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. తదనంతరం ఈరోజు తెలంగాణ బాపూజీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కలెక్టర్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ బృందం తో పాటు వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



కల్వకుర్తి మండలం ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 27 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్వకుర్తి వారి శ్రీ వీరభద్ర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ వీర భద్ర మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని మన పెద్దలు కంటి ప్రాముఖ్యతను చెప్పకనే చెప్పారని అటువంటి నేత్రాలను జాగ్రత్తగా పరిరక్షించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన లేక ఎంతో మంది చిన్నారులు కంటి చూపును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోలని అన్నారు. ఫోన్లు, ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దని అన్నారు. కంప్యూటర్ వినియోగం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డా. వీర భద్ర వివరించారు. ఖర్చు లేకుండా కంటి ఆరోగ్యాన్ని పరిక్షించుకునే చిట్కాలను తెలిపారు. పాఠశాలలోని దాదాపుగా 250 విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి వెంకటరమణ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం



## - నేడు ప్రజాభవన్ లో ప్రవాసి దివాస్ ప్రారంభం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, సెప్టెంబర్ 27(నిజం చెపుతాం)గల్ఫ్ కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారువారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మిక శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికులక కోసం వారి సంక్షేమం కోసం సెప్టెంబర్ 17 న జీవోను తీసుకువచ్చారు. నేడు హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చే ప్రారంభం చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. గల్ఫ్ లో ఏ కారణం చేత మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని,గల్ఫ్ కార్మికులకు ఏవైనా ఇబ్బంది ఎదురైతే వారి సమస్యల పరిష్కారం కోసం ఒక సలహా మండలి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో గల్ఫ్లో మృతి చెందిన కార్మికులకు లక్ష ఎక్స్గ్రేషియా ఇస్తే మళ్లీ రేవంత్ రెడ్డి హయాంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గతంలో కెసిఆర్, కెటిఆర్ గల్ఫ్ కార్మికులను వాడుకొని బొంబాయి భీమండి గల్ఫ్ బతుకులేనా మేం వస్తే గల్ఫ్ కార్మికుల సంక్షేమం 500 కోట్లు కేటాయిస్తామని, మరణిస్తే 5 లక్షలు పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. గత తొమ్మిది సంవత్సరాలలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ వాళ్ళు లెక్కల ప్రకారం సుమారు 2000 పైగా పార్థివదేహాలు వస్తే గత పాలకులు ఒక్క కుటుంబానికి అనా పైసా కూడా ఇవ్వలేదని మేము ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తున్నామని ఇప్పటికే వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి వారికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గల్ఫ్ కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను..ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందన్నారు

# పడకల్ గ్రామంలో పేద ప్రజలు బాగుండాలని ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ వారి ఉచిత వైద్య శిబిరం



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 27 ( నిజం చెపుతాం):తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 351 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్,బి.పి,షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, ఓరుగంటి వెంకటరెడ్డి, జోతయ్య, చవిటి విజయ్ కుమార్, జైహింద్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, శంకర్, జంగయ్య, శంకర్ నాయక్, రమేష్, పాండు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే దాసు, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, బండగల చందు, సైదులు, సుమన్, ఐలేష్, జంగయ్య, లింగం, సత్యనారాయణ గౌడ్, బురమోని శ్రీశైలం, బత్తుల మల్లేష్, పర్వతాలు, నారాయణ, డాక్టర్ రాములు, తిరుపతయ్య, బురమోని కుమార్, నరసింహ, బండగల రమేష్, శివ, విట్టల్, అశోక్ గౌడ్ సంపత్ కుమార్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి పరామర్శ



(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబర్ 27 గోకం లక్ష్మిగత 14 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరిగిపోయింది వనపర్తి జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఈ సమాచారాన్ని లక్ష్మీ భర్త గోకం బాలరాజు 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నందిమల్ల చంద్రమౌళి విషయం తెలుపగా ఈ బాధితురాలి కాలు విరిగిన ప్రమాదాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డికి వివరించగా వారు వెంటనే వనపర్తి జిల్లా ఏరియా ఆసుపత్రి ఆర్ఎం చైతన్య గౌడ్ ని టెలిఫోన్లో బాధితురాలికి ఆపరేషన్ వెంటనే చేసిమెరుగైన చికిత్స అందించాలని వారిని ఆదేశించడం జరిగింది .ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం వనపర్తి జిల్లా ఏరియా ఆసుపత్రి ఆర్థోపెడిక్ డాక్టర్స్ ఆమె కాలుకు ఆపరేషన్ చేసి ప్లేట్స్ వేయడం జరిగింది ఈరోజు వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకోవడం జరిగింది.

# 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా అమలు చెయ్యాలి

## - మాజీ జెడ్పిటిసి బోర్ల భీమయ్య



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27రేవల్లి ఎమ్మార్వో ఆఫీసు బ్యాంకు ముందు బిఆర్ఎస్ ధర్నా. బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదురుకుంటున్నా సమస్యలపై గ్రామల వారిగా చర్చించి తదనంతరం ర్యాలీగా వెళ్లి యూనియన్ బ్యాంక్ ముందు మరియు ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రఘురామరావు, మాజీ యంపిపీ సేనాపతి, మాజీ జెడ్పీటీసీ భీమయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడిచినా ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో పూర్తిగా విపలం అయినారు అని విమర్శిస్తున్నారు. రైతులకు ఆగస్టు 15 తేదీన ఇస్తామన్న 2లక్షల రుణమాఫీ రైతులకు రాక చెప్పులు అరిగేలా తిరుగుతూ న్నారు అని విమర్శిస్తున్నారు. వానాకాలం ముగిసిన రైతులకు ఎకరాకు ఇస్తామన్న రైతు భరోసా15000 రూపాయలు ఇప్పటికి రాకపోవడంతో మళ్ళీ సావుకారు దగ్గర అప్పుల కోసం తిరుగుతున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పనులు మంజూరు చేయకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పనులకు ఆటంకాలు చేస్తూ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరిఅయింది కాదు అని మండిపడ్డారు ఇప్పటీకైనా కాంగ్రెస్ నాయకులు చిల్లర చేష్టలు వదిలి ప్రజల సమస్యల్ని పట్టించుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా సినియర్ నాయకులు దోడ్ల రాములు, మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్ష కార్యదర్శిలు శివరాం రెడ్డి, రమేష్ యాదవ్, గోల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, కోంకలపల్లి మాజీ సర్పంచ్ జగదీష్, గౌరుదేవి పల్లి మాజీ సర్పంచ్ తిరుపతి మాజీ యంపిటీసిలు కురుమూర్తి రెడ్డి, శ్రీశైలం మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా మండల నాయకులు సురేందర్ రెడ్డి, మహమూద్, సురేష్,శంకర్ రెడ్డి, స్వామి, రావి చారి, కోత్తకావు సుదకార్ రెడ్డి, అబ్బాస్,నీరంజన్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 27, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోని ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ తొలి ధశ ఉద్యమ కారునిగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖ పోరాట సమితి ఏర్పాటు చేసి ప్రజల హక్కులను కాపాడే విధంగ క్రుషి చేసారని, ఒక పద్మశాలీ కులంలో పుట్టి తెలంగాణ ఉద్యమం చేపట్టి ప్రజల హక్కుల కోసం పోరాడి, తెలంగాణ ప్రజలను విముక్తులను చేయడములో తన పాత్ర పోశించి, తెలంగాణ బాపూజీగా పేరు పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

## ఏడాదిగా వేతనాలు లేక విల విల్లాడుతున్న 1962 ఉద్యోగులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీవీకే ఈఎంఆర్ఐ ద్వారా నడపబడుతున్న పశు సంచార వైద్యుల సేవల వాహనాలు1962 సిబ్బంది, ఇప్పుడు వస్తులు ఉండి ఉద్యోగాన్ని కొనసాగిస్తున్నారు, ఎందుకంటే సంవత్సరం నుండి వేతనాలు రాక నానా తంటాలు పడుతూ, కుటుంబాన్ని లక్కిస్తున్నారు.. ఇంత వరకు కూడా మా సంస్థ మాపై ఎటువంటి దయచూపట్లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. అలాగే నాలుగు సంవత్సరాల నుండి వేతనాలు పెంపుదల లేకుండా సేవలు అందిస్తున్నామని, తమకు వచ్చేదే తక్కువ జీతాలు అవి కూడా సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, మార్కెట్లో అన్ని రకాల వస్తువులకు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో మాకు వస్తున్న జీతం ఎటు సరిపోవడం లేదని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, వాహనాలు చెడిపోయినప్పుడు కనీసం మరమ్మతులు కూడా సదరు కంపెనీ చేయించడం లేదని,సిబ్బంది సొంత డబ్బులతోనే వాహనాలు మరమ్మత్తులు చేయించినా, కనీసం ఆ బిల్లులు కూడా కంపెనీ చెల్లించడంలేదని వాపోయారు, కంపెనీ అధికారులను అడిగితే ప్రభుత్వం నుంచి ఒకటిన్నర సంవత్సరాల నుండి బిల్లులు రావడం లేదని, బిల్లులు రాగానే చెల్లిస్తామని సమాధానం ఇస్తున్నారని, ఇక ఇలాగే కొనసాగితే సమ్మెకు దిగుతామని 1962 సిబ్బంది తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రస్తుత నిత్యవసర ఖర్చులకుణంగా జీతాలు పెంచాలని, సదరు కంపెనీకి రావలసిన బిల్లులు చెల్లిస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని డాక్టర్ మంజుల, కేప్టెన్ రాజశేఖర్ మరయు పారవెట్ రమేష్ లు తెలిపారు.

## ఇల్లందు గెస్ట్ హౌస్ లో కాంట్రాక్టు కార్మికుల సంబరాలు



రామగుండం సెప్టెంబర్ 27,నిజం న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గరీబోళ్ల ప్రభుత్వం.కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటీ బాలరాజ్ అన్నారు. సింగరేణి కార్మికులతో పాటు,కాంట్రాక్టు కార్మికులకు 5,000 రూపాలు దసరా బోనస్ ప్రకటించడం తో...కాంట్రాక్ట్ కార్మికుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.అందులో భాగంగా ఈరోజు ఇల్లందు గెస్ట్ హౌస్ లో...మద్దెల శ్రీనివాస్ అధ్యక్షతన కాంట్రాక్ట్ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజు మాట్లాడుతూ... గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంట్రాక్టు కార్మికుల కూడా బోనస్ ప్రకటించడం చాలా సంతోషకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గరీబోళ్ల ప్రభుత్వం అని ఇంకా ముందు,ముందు కూడా..కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందని,ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, పనిచేసే ప్రభుత్వమని తెలిపారు. కార్మికులతోపాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇచ్చినందుకు గాను ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,ఎం.పీ వంశీ కృష్ణ ,రామగుండము ఎమ్మెల్యే రాజఠాకూర్ మక్కాన్ సింగ్ కు, ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,జనగాం శ్రీనివాస్ గౌడ్, ఉలంగుల రమేష్,మోయిను సన్నీ,ఆరుగంటి కృష్ణ అధిక సంఖ్యలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో స్నానానికి వెళ్లి వ్యక్తి గల్లంతు



రామగుండం సెప్టెంబర్ 27, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక కేంద్రంలో స్థానిక చంద్రబాబునాయుడు కాలనీ,గోదావరిఖనికి లో నివాసం ఉండే సుదర్శి బాలరాజు,వయసు 29, సంవత్సరాలు అనే వ్యక్తి గురువారం రోజున,మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో తన స్నేహితులతో కలసి గోదావరి నది సమ్మక్క గద్దెల వద్దకు స్నానం నకు వెళ్లి, కాలుజారి గోదావరి నదిలో కొట్టుకొని పోయాడు.అతని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా,గోదావరిఖని లో తాపీ మేస్త్రి పని చేసుకుంటూ... నివాసం ఉంటున్నాడు.అతని స్నేహితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు..గోదావరిఖని 2 టౌన్ సీఐ.ప్రసాదారావు తెలిపారు.

## భాగ్యమ్మ చిత్రపటానికి ఘన నివాళులు



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 27: శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కురవి పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్ అమ్మగారు భాగ్యమ్మ దశదినకర్మలో పాల్గొన్న,వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ బెడద వీరన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కలకుట్ల కుమార్,పెరుకకుల సమన్వయకర్త ఎసిరెడ్డి ప్రభాకర్,పెరుకకుల సంఘం కిల వరంగల్ మండల ఉపాధ్యక్షులు సుంచు వీరన్న,కురవి మండల జర్నలిస్టు లు టీయుడబ్ల్యూజె(ఐజెయు) ఉపాధ్యక్షలు గండమాల రోషయ్య,సంఘం సభ్యులు పొన్నబోయిన వెంకన్న,కమాటం నాగేశ్వారావు,పిడమర్తి ఉపేందర్,భాగ్యమ్మ మేడం చిత్రపటానికి ఘన నివాళులర్పించిన్నారు.

## కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 27, నిజం న్యూస్. స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడు,తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ,జయంతి వేడుకలను ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని..మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని,స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని,దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు.1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ,తర్వాత 1967,1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు.1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య గారి క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత,చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు.తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష,ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం.ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు . ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు,ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్,వామన మూర్తి,సంపత్, సూపరిండెంట్ ఇంద్ర సేనా రెడ్డి,మనోజ్ కుమార్,సంధ్య,సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు

**- కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు సరికాదు.**

**- మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్.**

ఏటూరు నాగారం సెప్టెంబర్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఎస్సీ వర్గీకరణ పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టవద్దని మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ అన్నారుఏటూర్ నాగారం మండల కేంద్రంలో శుక్రవారం మాలల ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వాక్యాలు మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు.కొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు.ఎవరి జాతి అస్తిత్వం కోసం వారు పనిచేయడం కోసం కలిసి వస్తుంటారు వారిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకునే శక్తి ఎవరికీ లదు. మీ వర్గాల వైపున దామోదర రాజనర్సింహ కావచ్చు కొంతమంది ఎమ్మెల్యేలు గతంలో కానీ ఇప్పుడు గాని ఎన్నో ప్రయత్నాలు ప్రత్యక్షంగా చేసిన మేము ఏ రోజు కూడా వారిని ఒక్క మాట కూడా అనలేదు. కానీ పని కట్టుకొని ఈరోజు ఒక ఎమ్మెల్యే బయటికి వచ్చినందుకు కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే గారిని అడ్డుకోవడం కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా ఇలాంటి అనుచిత వాక్యాలు చేస్తున్నారని అన్నారు ఆశాస్త్రీయమైన లెక్కలు వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 6000. ఉంటాయి మాదిగల ఓట్లు 60000 ఉంటాయని ఏదైతే మాట్లాడుతున్నారో అది హాస్యపదంగా ఉంది. నిజంగా కూడా 60 వేల ఓట్లు ఉంటే గతంలో గౌరవ మందా కృష్ణ మాదిగ గారు నిలబడ్డప్పుడు కూడా డిపాజిట్ ఎందుకు రాలేదో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాం.ఈరోజు ఎవరి ఓట్లు ఎక్కువ తక్కువ అనేది కాదు ఎవరు నిజాయితీగా ఉన్నారు. సమస్యల కోసం ఎవరు స్పందిస్తున్నారు. ఎవరి వెంట ప్రజలు ఉన్నారు. ఎవరి వెంట దళితులు ఉన్నారు. ఎవరి వెంట మాలలు ఉన్నారు. ఎవరి వెంట మాదిగలు ఉన్నారు. అనే విషయం ఒకసారి గుర్తు తెచ్చుకోని మసులుకోవాలి. దయచేసి రెచ్చగొట్టే ప్రకటనలు ఎవరు కూడా చేయకండి. మాల మాదిగల మధ్య సున్నితమైన అంశం ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండాల రఘు. కరంచంద్ గాంధీ. వేల్పుల సమ్మక్క. కొమ్మిరి రమేష్. కాళ్ళ రామకృష్ణ . హరికృష్ణ. మాదరి మధు మాదరి రాంబాబు. లక్ష్మీనారాయణ. రాంబాబు. తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

**- స్వార్థం కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ.**

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:స్వయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్. జ్యోతి ప్రజలను చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సిహెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డిపి జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుకంటి చందర్ కు కౌంటర్ ఇచ్చిన మహంకాళి స్వామి



రామగుండం సెప్టెంబర్ 27, నిజం న్యూస్. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసిన ఆరోపణలను, ఖండించిన కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, శుక్రవారం రోజున ప్రెస్ క్లబ్ లో ... ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి,ఈ ప్రాంతానికి బొందల గడ్డగా చేసాడాని, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని,ప్రజలు బుద్ధి చెప్పిన కూడా ఇంక బుద్ధి మారలేదాని అన్నారు.మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించినట్లుగా.. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బాలకృష్ణ కాదని,అభివృద్ధి చేసి చూపించడంలో చిరంజీవి అని, అభివృద్ధి చేయకపోతే ప్రజలే బొంద పెడతారని,చందర్ అనడంలో నిజం ఉన్నదని...అందుకే కోరుకంటి చందర్ కు ప్రజలు బుద్ధి చెప్పి ఓటమిచ్చారని,శుక్రవారం రోజున గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హైడ్రా, అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నిజం న్యూస్)ఎన్నికలలో ఇచ్చిన హామీలు విస్మరించి హైడ్రా! అమలు చేస్తు ప్రజల దృష్టి మళ్లీస్తూన్నా రాష్ట్ర ప్రభుత్వం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు.మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామ 4వ, సిపిఎం పార్టీ మహాసభ గోల్కొండ మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా గునిగంటి రాజన్న పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే పని జరుగుతుందన్నారు. ప్రభుత్వ వ్యవసాయ రాయితీలు రైతులకు అందకుండాబుయజమానులకు దక్కుతుంది అన్నారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ మాట్లాడుతూ, గ్రామీణ పేదలను సంఘటితం చేసేపోరాటలుచెయ్యాలన్నారు పార్టీ కర్తవ్యాలలో కార్యకర్తలు స్వార్థ దృష్టితో కాకుండా నిస్వార్థంగా పని చేయాలి అన్నారు. వర్గ సమస్యలను తీసుకొని పోరాటాలు నిర్వహించాలని పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ, పార్టీ సమిష్టి నిర్ణయాలతో ముందుకు పోతుందని ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై ఉద్యమించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో గోల్కొండ సుభద్ర,పులి వెంకటేశ్వర్లు ఓర్స్ కుమార్ పంజాల జయమ్మ, బిక్షమ్మా పులి రాజేష్ పూలమ్మ, వెంకటమ్మ చుక్క లింగయ్య, గుట్టయ్య ఉప్పుల మల్లయ్య పేరుమాండ్ల శ్రీను, కొయ్యల మధు, జిల్లెల్ల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,( నిజం న్యూస్)తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు , బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగానిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి బిసి సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలి

**- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్.**

**- పెండింగ్ జడ్పీజీపీఫ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.**

**- ఓపిఎస్ కు యూపిఎస్ ప్రత్యామ్నాయం కాదు.**

**- సమీకృత గురుకులాల ఏర్పాటు కంటే ముందు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అభిప్రాయాలను తీసుకోవాలి.**



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 27:ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నటువంటి 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయి వివిధ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను సత్వరమే వారి వారి జిల్లాలకు పంపివేయాలని,కమిటీల పేర్లతో కాలయాపన చేయరాదని,సుదీర్ఘ కాలం పనిచేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను విడుదల చేయకుండా కేవలం పెన్షన్ మాత్రమే ఇవ్వడం దారుణమని, సీపీఎస్ ను రద్దు చేస్తూ ఒపీఎస్ ను అమలుచేస్తూ పిఎఫ్ఆర్డిఏ చట్టం రద్దుకై రాష్ట్ర ప్రభుత్వం కలసి వచ్చే రాష్ట్రాలను సమీకరించి పార్లమెంటులో కృషి చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం అమలు మరియు నూతన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం చేయదలిచిన మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు అమలవుతున్న ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాల విధానాన్ని సమూలంగా మార్చే క్రమంలో ఎదురవనున్న అన్ని రకాల సమస్యలను అన్ని కోణాల్లో ఆలోచించాలని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు విలువనివ్వాలని కోరారు.టీపీటీఎఫ్ కురవి మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన,సమస్యల సేకరణలో భాగంగా కురవి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా పెద్ద తండా,గుండ్రాతిమడుగు, రాజోలు,బలపాల,మోగిలిచెర్ల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో బలాష్టి రమేష్ మాట్లాడారు.ఎన్నికల సమయంలో విద్యారంగానికి,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో భాగంగా సీపీఎస్ ను రద్దు చేయాలని,పెండింగులో ఉన్న జడ్పీజీపీఎఫ్ బిల్లులను విడుదల చేయాలని చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్,బొల్లం శ్రీనివాస్ ప్రసంగించగా నాయకులు జి.విజయ్ కుమార్, ఓ. శివ,జి.మురళి,సిహెచ్ శ్రీనివాస్,జి.కార్తిక్, వినోద్ లు పాల్గొన్నారు.



# విప్లవోద్యమాల వేగుచుక్క...

## - పిడిఎస్యు 50 వసంతాల లోగో పోస్టర్ ఆవిష్కరణ.
## - పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,( నిజం న్యూస్)ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్లను మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికలపాఠశాలలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ,1974 ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని పుట్టిన పిడిఎస్యు నేటితో 50 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి ఎంతోమంది విద్యార్థులుఅమరులయ్యారని అన్నారు. ఈ అమరవీరుల స్ఫూర్తితో నేటి విద్యార్థులు యువకులు, విద్యారంగ సమస్యల పట్ల విద్యార్థుల సమస్యల పట్ల పోరాడాలని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు శాస్త్రీయ విద్యాసాధన కోసం దోపిడీ లేని సమాజం కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడుతుందన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఏళ్లు సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగా సభలు సమావేశాలు సదస్సులు నిర్ణయించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళ్యాణి, ప్రవళిక, మంజుల, హేమ దేవి, సంధ్య, స్వప్న, పూజిత, జ్యోతి, అరుణ, స్నేహిత, కృష్ణవేణి, రమా, సాత్విక, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండలవిద్యాశాఖాధికారి గా బైరి సరళ నియామకం





చెన్నారావుపేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 27(నిజం న్యూస్ చెన్నారావుపేట మండలం లోని మండల విద్యా వనరుల కేంద్రంలో నూతన మండలవిద్యాశాఖాధికారి గా బైరి సరళ పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సరళ మేడం మండలం లోని ఝాల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గా మరియు ఝాల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తున్నారు. గతం లోమండల నోడల్ ఆఫీసర్ పని చేయడం జరిగింది. డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మండలం లోని సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ను ఎం.ఈ. ఓ. లు గా నియమించారు.అందుకు మన మండలం లో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బైరి సరళ మేడం ని ఉన్నతాధికారులు ఎం.ఈ.ఓ. గా నియమించారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎం.ఈ. ఓ. సరళ మాట్లాడుతూ అందరూ ప్రధానోపాధ్యాయులు ఉపాద్యాయులు, ఎం.ఆర్.సి సిబ్బంది అందరూ అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాద్యాయులు మనుపాటి పాపమ్మ,తేజవత్ జయ,బోయినపల్లి ప్రభాకర రావు,అంగోతు భద్రయ్య,పుల్లూరి జగన్మోహన్, పెద్ది వేంకటేశ్వర రావు,పిండింటి బాలాజీ రావు, తగరం యాకయ్య, పూజారి సురేందర్ గౌడ్,,బానోతు వెంకన్న పడిదం కట్టస్వామి,ఉమా శంకర్, పరుపాటి సుధాకర్ రెడ్డి,ముత్తినేని శ్రీనివాస్,పోలేపల్లి రవి ,మోతె ఇంద్రసేనా రెడ్డి, నాంపెల్లి విజేందర్,స్వామి,సంతోష్ కుమార్, రాగి శశిధర్,మంచాల రమేష్,నల్ల రవి,ఈక నర్సయ్య,హామీదా బాను,మాధురి,సరోజ మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్, పి.టి ఐ ఇందిరా,ఐ ఈ ఆర్.పి లు శ్రీనివాస్,రాజేష్,సిఆర్పీ లు సంపత్,స్వామి,బాలు,హేమాలత,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణపాయ స్థితి నుండి కాపాడిన 108 సిబ్బంది



కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 27(నిజం న్యూస్ ): కొన ఊపిరితో ఉన్న ఒక వ్యక్తిని 108 సిబ్బంది కాపాడిన దృశ్యం. స్థానికుల సమాచారం ప్రకారం.. .కొత్తగూడ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి (60) రాత్రి సమయంలో బాగానే ఉన్నా అతను, ఉదయం ఎంత పిలిచిన స్పందించకపోవడంతో సృహ లేకుండడంతో చనిపోయాడేమో అని బిగ్గరగా ఏడుస్తూ ఉండడంతో, స్థానికుల వెంటనే చేరుకొని 108 ఫోన్ చేయగానే వెంటనే స్పందించిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి చూడగానే ఆపస్మరక స్థితి లో పడి ఉండటంతో అంబులెన్సు లోకి ఎక్కించి ఆసుపత్రికి తరలిస్తుండగా ఈఎంటి రవి షుగర్ పరీక్ష చేయగా, షుగర్ స్థాయి 8 ఉంది అని గ్రహించి ఈఆర్ సిపి కి ఫోన్ చేసి సూచనలు తెలుసుకొని లేట్ చేయకుండా వెంటనే మహేందర్ రెడ్డి కి దానికి సంబంధించిన సెలైన్ (డి25) గ్లూకోస్ బాటిల్ పెట్టగానే ఆపస్మారక స్థితి లో ఉన్న అతను వెంటనే కోలుకొని నిద్ర లేచినట్టుగా లేవడంతో, అప్పటి వరకు ఏడ్చుకుంటూ ఉన్న వాళ్ళ భార్య ఒక్కసారిగా ఏడుపు ఆపి సంతోష పడుతు 108 సిబ్బంది కి చాలా ధన్యవాదములు అని తెలిపి , నాకు మా భర్త నాకు దక్కడు కావచ్చు అని అనుకున్న కానీ 108 వాళ్ళు మా భర్తను కాపాడినందుకు ఎప్పటికి వారికీ రుణపడి ఉంటాను అని వారి భార్య తెలియచేసింది. అంబులెన్సు సిబ్బంది దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహేందర్ రెడ్డిని చేర్పించడం జరిగింది. సరియైన సమయంలో స్పందించి కోమాలోకి వెళ్లకుండా అత్యవసర వైద్యం అందించినందుకు ఈఎంటి రవి ని, పైలట్ వెంకటేష్ ని హాస్పిటల్ సిబ్బంది మరియు బంధువులు అభినందించారు.

# మైండ్ స్పార్క్ గేమ్ విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్ పి.అపర్ణ



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 నిజం న్యూస్ వరంగల్ పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు నిర్వహించిన మైండ్ స్పార్క్ గేమ్ మైండ్ స్పార్క్ గేమ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్ పి అపర్ణ మాట్లాడుతూ చదువుతున్న ప్రతి విద్యార్థి శ్రద్ధ చూపుతో జనరల్ నాలెడ్జి విషయంలో ముందుండాలని గుర్తు చేశారు చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు చదివే దైవంగా భావించి కన్న తల్లిదండ్రుల పేరు చదువు చెప్పిన ఉపాధ్యాయుల పేరు నిలబెట్టే స్థాయిలో ఉంటూ పది మందికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు చదువుపై అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో స్వాతి మేడం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## - కార్యకర్తల కుటుంబాలకు 2లక్షల బీమా చెక్కులు పంపిణీ చేసిన ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట,సెప్టెంబర్,27 (నిజం న్యూస్)మంగపేట మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో చుంచుపల్లి గ్రామనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా బొడ శ్రీనివాస్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న బొడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 2లక్షలబీమా చెక్కును,అదేవిధంగా కమలాపురం గ్రామనీకి చెందిన బందెల సాంబయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబనీ కూడా బీఆర్ఎస్ పార్టీ బీమా 2లక్షల రూపాయిల చెక్కును అందజేసిన ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నది. పార్టీ నిధుల నుంచి ప్రీమియం చెల్లిస్తున్నది. దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే.. అతడి కుటుంబానికి రూ.2లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుంటున్నది. కార్యకర్తలకు బాసటగా గులాబీ పార్టీ నిలుస్తుంది అన్నారు ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఆపన్నహస్తం అందించి ఆదుకుంటున్నది. కంటిపాపలా కార్యకర్తలను కాపాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆదినుంచీ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించి ఆపదలో అండగా నిలుస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పార్టీకి విధేయులుగా ఉండేందుకు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఎంతోమంది పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు. అని అన్నారు దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, అని అన్నారు.అదేవిధంగా అక్కినపల్లి మల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా పోలె రాజు ఇటీవలే గుండె కు సంబంధించిన ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు, అదేవిధంగా నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ తల్లి కాడబోయిన ఐలమ్మ మూడు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ఏటూరునాగారం మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య , జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు జగదీష్ , పార్టీ నాయకులు, మాలికంఠ శంకర్, రాజమల్ల సుకుమార్, మాడి శోభన్, చల్లగురుగుల తిరుపతి, మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షులు రూప భద్రయ్య,చుంచుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చింత చందర్ రావు , ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, డైరెక్టర్ మదరి రామన్న, యాలవర్తి శ్రీనివాస్ , యూత్ నాయకులు, మంచాల నాగేందర్,పిల్లమర్రి వేణు, ద్రోనారావు, గొడుగు నరేష్, సోషల్ మీడియా, గుడివాడ శ్రీహరి గందం కిషోర్, నాగ,రమేష్ వి.వేణు యాదవ్ , తదితరులు పాలుగోన్నారు

# అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలి

## - పోషణ మాసం సమావేశంలో తాహసిల్దార్ డి సైదులు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 27 నిజం న్యూస్ అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని అందులో లభిస్తున్న ఫుడ్ బయట ఎక్కడ దొరకదని మరిపెడ తహసిల్దార్ డీ సైదులు సూచించారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆడిటోరియం లో మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఓ సిహెచ్ ఎల్లమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ డి సైదులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలమృతం పిండివల్ల పిల్లలకు గర్భిణీలకు ఎంతో శ్రేష్టకరంగా ఉన్నాయని తెలిపారు. అంతేగాక వారు అందిస్తున్న పాలు గుడ్లు పప్పు పిండి పదార్థాల ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు.ఆరోగ్య సూత్రాల ద్వారా ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారందరినీ అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చి సంరక్షించుకోవాలని తాసిల్దార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి నాయక్ మాట్లాడుతూ గర్భిణీలను నార్మల్ డెలివరీ కావడానికి ప్రోత్సహించాలని, పాలు గుడ్లు ఆకుకూరలు లాంటి చిరుధాన్యాలతో రక్తహీనత జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతేగాక బిడ్డ పుట్టినప్పుడు ముర్రుబాలు పట్టించాలని ముర్రుపాలు అమృతంతో సమానమని డాక్టర్ రవి వివరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేశారు. అంతేగాక అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, రాణి, పద్మ, శ్రీదేవి, కవిత, రూబీనా బేగం, మండలంలోని అంగన్వాడి కేంద్రాలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 నిజం న్యూస్ వరంగల్ సంగెం మండలంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు సంగం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి ఆధ్వర్యంలో జరగడం జరిగింది. బాపూజీ కృషి చేశారని బహుజన నేతగా నేతన్నలైన పద్మశాలీలను సంఘీతత్వం చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని సంఘీ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి మాట్లాడుతూ తొలి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని అన్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో వారి సేవలను మరణం చేసుకున్నారు భవిష్యత్తు తరాలకు ఆయన పోరాటమే రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయమని అన్నారు స్వాతంత్ర సమరయోధుడు పోరాటయోధుడు అలుపెరుగని వీరుడని అన్నారు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి మాజీ ఎంపీటీసీ మల్లయ్య కోడూరు సాదయ్య ఆగపాటి రాజు అప్పల కవిత శరత్ పద్మశాలి కమిటీ ఇప్పకెల రమేష్ విజయ్ మనోహర్ కందగట్ల వెంకటేశ్వర్లు సంపత్ బిట్ల రామకృష్ణ వేణు తిరుపతి చిందం వీరస్వామి పేరాల లక్ష్మీనరసు వేణు ప్రసాద్ శేఖరయ్య సుధాకర్ శ్రీరాములు యాకయ్య లింగమూర్తి మధు కృష్ణ మూర్తి బిక్షపతి శేఖర్ రాజు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# 31,75,000/- విలువ గల ఎండు గంజాయి పట్టుకున్న మరిపెడ పోలీసులు

## - హైదరాబాద్ కు తరలిస్తుండగా మరిపెడ మండలంలోని గాలివారి గూడెం వద్ద 127కేజీల స్వాదీనం.
## - నిందితుడిని రిమాండ్ కి తరలింపు.కారు స్వాదీనం. వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,( నిజం న్యూస్). డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలోని గాలివారిగూడెం స్టేజ్ఏ ఎన్ఆర్గార్డెన్ సమీపంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా 31 లక్షల,75 వేల రెండు గంజాయిని హైదరాబాద్ తరలిస్తుండగా నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుంచి 127 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.. నిందితుల వివరాలు: సోడి నాగేశ్వర రావు సన్నాఫ్ హెమేశ్వర్, 40 సం.లు., ఎస్టి కొయ, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగి ఆర్వో అసీర్ గూడెం, కుంటా మండలం, సుకుమా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం ప్రెస్ మీట్ అనంతరం గంజాయి పట్టుకోవడం లొ చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు సిబ్బందికి రివార్డ్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.

# నూతనంగా సీరోల్ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ లచ్చిరాం



## - మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నిజం జిల్లా ప్రతినిధులు.

సీరోల్,నిజంచేపుతాం, సెప్టెంబర్, 27:మహబూబాబాద్ జిల్లా సిరోలు మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ లచ్చిరాం ని నిజం జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.నిజం స్టేట్ బ్యూరో శ్రీనివాస్ నాయక్,నిజం మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెనుగొండ రామారావు,నిజం ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా బ్యూరో నిమ్మల నరేష్,లు ఎంఈఓ కి శు భాకాంక్షలు తెలియజేశారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి




మహాదేవపూర్(భూపాలపల్లి) సెప్టెంబర్ 27(నిజం చెపుతాం న్యూస్) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే లోక్అదాలత్ ను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని మహాదేవపూర్ మండల పారా లీగల్ వాలంటర్ (పీ.ఎల్.వీ) చీర్లవంచ రజని తెలిపారు. మండల పరిధిలోని సూరారం తో పాటు పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులో రాజీ పడదలచిన సివిల్, క్రిమినల్, భార్యాభర్తల కేసులు యాక్సిడెంట్, ఎక్సైజ్ కేసులు లోక్ - అదాలత్ ద్వారా కాలయాపన జరగకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని వివరించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీమార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. కేసుల ద్వారా మీ విలువైన సమయాన్నిడబ్బును వృధా చేయకుండాచేసుకుని వృద్ధిలోకి రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, కారోబార్ రాజమౌళి, సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద వరద బాధితులకు దుప్పట్లు చీరలు టీ షర్టు పంపిణీ



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్ 27: కురవి మేజర్ గ్రామపంచాయతీ పరిధి గుడి సెంటర్, గ్రామపంచాయతీ యందు వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 301 హైదరాబాద్ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు వృద్ధులకు 100 దుప్పట్లు,మహిళలకు 100 చీరలు,యువకులకు 100 టీ షర్ట్ లు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సూచన మేరకు వద్దుల కృష్ణారెడ్డి మిత్రులు బృందం శుక్రవారం నిరుపేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ వై.శ్రీనివాస్ చారి,వి.నాగభూషణం,కే.సంపత్ రెడ్డి,విజయలక్ష్మి,టీ చక్రపాణి,బి.గంగాధర్ రెడ్డి,మురళిదర్,శైలజా మోహన్,కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎర్ర నాగేశ్వరరావు,బండారి రమేష్,మిర్యాల లచ్చయ్య,కానుగంటి వీరన్న ,తరాల వీరన్న, కొత్త ఏకరాజ్, కంచం నాగరాజ్, గడిల వినోద్, బురుగుల కృష్ణ,దైద వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డీసీఎం" డీ "

## - వ్యక్తికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం.
## - డీసీఎం ఆపకుండా వెళ్లిపోయిన డ్రైవర్.



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 27:ఆటో డీసీఎం ఢీ కొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన కురవి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ... ప్రకారం మహబూబాబాద్ నుండి కురవికి ప్యాసింజర్ తో వెళుతున్న అప్పీ ఆటో కురవి మరిపెడ ప్రధాన రహదారి పై కురవి చెరువు మోరీలు వద్దకు చేరుకోగానే మరిపెడ నుండి మహబూబాబాద్ కు వెళ్తున్న లారీ వెనకాల వస్తున్న డీసీఎం లారీని ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఆటోను ఎదురెదురుగా ఢీకొంది.ఆటోలో ప్రయాణిస్తున్న కురవి మండల కేంద్రానికి చెందిన బెస్త వెంకటయ్య తల పగలడంతో పాటు తీవ్ర గాయాలయ్యా.. తీవ్రంగా రక్తస్రావం కావడంతో హుటాహుటిన స్థానికులు అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు తలకు 10 కుట్లు వేసి ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉనట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ మోదుగుల గూడెం గ్రామానికి చెందిన రామ్ దాసుకు స్వల్ప గాయాలయ్యాయి.ఆటోలో నలుగురు ప్రయాణిస్తుండగా మిగతా ఇద్దరు తల్లి కూతుర్లు క్షేమంగా బయటపడ్డారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహా గర్జనకి తరలి వెళ్లిన సిరిసిల్ల నాయకులు

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ పిలుపు నిచ్చిన ఎస్ఎఫ్ఐ**
**- విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని డిమాండ్**




సిరిసిల్ల, సెప్టెంబర్ 27(నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించిన హలో విద్యార్థి చలో హైదరాబాద్ అనే కార్యక్రమానికి జిల్లా నుంచి విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు తరలి వెళ్ళినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ తెలిపారుఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం మొత్తం సమస్యలతో కొట్టుమిట్టులాడుతుందని, రాష్ట్రంలో 8వేల కోట్ల పైచిలుకు రూపాయలు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు.అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు పక్కాభవనాలు నిర్మించి, సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించి మేస్, కాస్మోటిక్ బకాయిలు విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఛలో హైదరాబాద్ విద్యార్థి మహా గర్జన నిర్వహించిందని అన్నారు ఇందిరా పార్క్ వద్ద జరిగిన విద్యార్థి మహాగర్జనకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యేడల భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేష్, సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్ కుమార్, నాయకులు సామల్ల సాయి భరత్, కదారి శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను వేధింపులను గురి చేస్తున్న సిబ్బందిని తొలగించాలి

**- కంపెనీలో పనిచేసి మానేసిన, తొలగించిన కార్మికులందరికీ రిజైన్ లెటర్లు అందించాలి:**
**- కంపెనీలో కార్మిక చట్టాలు, హక్కులను పూర్తి స్థాయిలో అమలు పరిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి:**
**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్:**




రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్27,(నిజం చెపుతాం)గార్మెంట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల బివై నగర్ లోని కామ్రేడ్ అమృత లాల్ శుక్లా కార్మిక భవన్, సిఐటియు జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడుతూ, సిరిసిల్లలో మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా గత ప్రభుత్వం పెద్దూరు శివారులో ఏర్పాటు చేసిన అప్పెరల్ పార్కులో గోకుల్ దాస్ ఇమేజెస్ వారి గ్రీన్ నీడిల్ కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికులపై యాజమాన్యం సిబ్బంది అధిక పని భారం మోపుతూ అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని కంపెనీలో చాలా రోజులుగా పని చేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో పని నుండి తొలగిస్తున్నారని వారు తొలగించిన, వివిధ కారణాలతో పనులు మానేసిన కార్మికులకు రిజైన్ లెటర్లను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, షిప్మెంటు పేరుతో అదనపు గంటలు, సెలవు దినాలలో కూడా పని చేయించుకుంటూ ఓటి కట్టించ కుండా ఎదిరించి, ప్రశ్నించిన కార్మికులను పనుల నుండి తొలగిస్తున్నారని మండి పడ్డారు. గత ప్రభుత్వం ఉపాధి కల్పనలో భాగంగా దాదాపు10 వేల మంది మహిళలకు నెలకు10, వేల రూ!! ల వేతనాలు వచ్చే విధంగా పెద్దూరు శివారులో దాదాపు 60 ఎకరాల స్థలాన్ని కేటాయించి అప్పెరల్ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఇక్కడ స్థానిక మహిళలకు ఉపాధి కొరకు కంపెనీలు స్థాపించే యజమాన్యాలకు స్థలాన్ని కేటాయించి షెడ్డు, ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని, గత మూడు సంవత్సరాల క్రితం గోకుల్ దాస్ ఇమేజెస్ వారి గ్రీన్ నీడిల్ గార్మెంట్ కంపెనీని ప్రారంభించడం జరిగిందని, ఈ కంపెనీలో దాదాపు 500 మంది కార్మికులు పని చేస్తున్నారని కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించిన కార్మిక, చట్టాలు హక్కులు పకడ్బందీగా అమలు అవుతున్నాయో లేదో సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకొని కార్మికులకు అన్ని రకాల చట్టాలు హక్కులను అమలు పరచి కార్మికుల ఇబ్బందులను తొలగించాలని, లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. గ్రీన్ నీడిల్ గార్మెంట్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు ఎవరైనా సిబ్బంది యజమాన్యం ఇబ్బందులకు గురిచేసిన ఏమైనా సమస్యలున్నా బివై నగర్ లోని సిఐటియు కార్యాలయానికి వచ్చి తెలియ జేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, గార్మెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తుల రమేష్, కార్యదర్శి జిందం కమలాకర్, సందుపట్ల పోచ మల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 27, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ ఫుట్బాల్, హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలను శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో ఫుట్బాల్, రైసింగ్ ఫిట్నెస్ %డ% స్పోర్ట్స్ అకాడమీ అకాడమీలో హ్యాండ్ బాల్ సెలక్షన్స్ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, అనిల్ గౌడ్, సురేష్, భాను, అజయ్, హబ్సిబా, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు



నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా:- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రోజున సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణలో నిజాం పాలనకు వ్యతరేకంగా పోరాడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27 వ తేదీన ఆసిఫాబాద్ తాలూకా వాంకిడి లో జన్మించారని అన్నారు. 1952 వ సంవత్సరంలో ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారని అలాగే మంత్రిగా కూడా మంచి సేవలందించారని వంశపారం పర్యంగా వస్తున్న వృత్తులు చేసుకొని బ్రతుకుతున్న వారి అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ పాటుపడ్డారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాల్లో ఆయన పెద్ద దిక్కుగా నిలబడ్డారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా మన ప్రభుత్వ హయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు పట్టణ కౌన్సిలర్లు, మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ హాస్పిటల్ లో మెడికవర్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్27 (నిజం న్యూస్) :- మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శుక్రవారం రోజున స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద గల బాలాజీ హాస్పిటల్ లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని బాలాజీ హాస్పిటల్ డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్ వారు గుండె వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు టుడే ఈకో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందని, దాదాపు 120 మందికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్ కు వైద్య పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హాస్పిటల్ బాలకృష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనివాస్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనిది

**- టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి**



సిరిసిల్ల, సెప్టెంబర్ 27(నిజం చెపుతాం) ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 101 వ జయంతి సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం రాజీలేని పోరాటం చేసినా మహనీయుడు, బడుగు,బలహీనవర్గాల చైతన్య దీపిక,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అని పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా,మంత్రిగా కూడా తన సేవలను అందించినా గొప్ప మహనీయులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిద్దె ప్రకాష్,ఆరే మల్లేశం పాల్గొన్నారు...

# పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీహర్ష



నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా :- ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి పై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెండింగ్ ఉన్నటువంటి టియుఎఫ్ఐడీసీ పనులు త్వరగా పూర్తి చేయాలని పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని ఇంటి పనులు సకాలంలో చెల్లించే చర్యలు తీసుకోవాలని అలాగే కమర్షియల్ ఉన్నటువంటి వాటిని గుర్తించి రివిజన్ చేసి టాక్స్ పెంపుదల రెండు నెలల్లో పూర్తి చేయాలని ప్రతి వార్డుల్లో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పట్టణంలో ఉన్నటువంటి దుకాణ యజమానులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఆదాయం పెంపుదల కొరకు కొద్దిగా దృష్టి సారించాలని అన్నారు. అనంతరం గౌరెడ్డి పెట్ దగ్గరలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్, వ్యవసాయ మార్కెట్ లోని నిర్మాణంలో ఉన్న వెజ్ %డ% నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్ మరియు ఎస్సీ బాలికల హాస్టల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్,టిపిఎస్ వినయ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణీ మారుపేర్ల భాదితుల పోస్టు కార్డులతో ఉద్యమం

**- సింగరేణి మారుపేర్ల బాదితుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులను తపాలా పెట్టెలో వేసిన బాధితులు.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నిజం న్యూస్ )స్థానిక గోదావరిఖని పట్టణంలోని సూర్యనగర్ ప్రదాన తపాలా కార్యాలయం వద్ద సింగరేణి మారుపేర్ల తో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కార్మిక వారసుల సమస్యలను పరిష్కరించాలని పోస్టు కార్డుల ద్వారా సీయం రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " సింగరేణి సంస్థలో కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసి, సంస్థ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించి, రిటైర్ అయిన కార్మికులు, వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులు, వారి వారసులు మారు పేర్ల వలన ఉద్యోగాలు రాక, పెన్షన్లకు నోచుకోక, వైద్య సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భూపాలపల్లి బొగ్గు బావుల మీద సభలో సీయం రేవంత్ రెడ్డి ప్రస్తుత మంత్రుల సమక్షంలో, కార్మిక నాయకుల సమక్షంలో, కార్మికుల సమక్షంలో మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో వన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఈ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీయం రేవంత్ రెడ్డి ని కోరుతూ పోస్టు కార్డులు పంపడం జరిగిందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, నాగుల శివకుమార్, సుందిళ్ల సూర్య, కుమ్మరి నాగార్జున, సింగరేణి మారుపేర్ల బాదితులు లక్క శ్రావణ్, పాతపల్లి హరీష్, దొమ్మేటి రాజు, బొమ్మక కార్తీక్, వేగోళపు సునీల్, పొన్నం వెంకటేష్, పల్లె సంతోష్, బొమ్మక రాజయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 27 (నిజం న్యూస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో నారాయణపేట రూరల్ ఎస్సై రాములు మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే సమయంలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ర్యాగింగ్ ఈవె టీచింగ్ దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులు గురిచేసినచో పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయిని నిర్మూలిద్దామని మరియు ఇతర కార్యక్రమాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని బడి పిల్లల నుండి యూనివర్సిటీ విద్యార్థులు సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు ఈ మత్తుకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు కాబట్టి విద్యార్థులందరూ ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోకుండా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి ఆనంద్ మల్లికార్జున్ కృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నర్సింహా నిర్మల తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వ్యవసాయ పరపతి సంఘాలు రైతులకు ప్రయోజన కరంగా ఉంటాయి


**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నిజం న్యూస్ ):- పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలంలోని గోల్డెన్ పంక్షన్ హాల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 128 వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ కొంజర్ల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సొసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ని ముందుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ... రైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని అన్నారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద పుట్టి ప్రతి మాట అబద్ధాలు చెబుతూ రైతులను నిలువు దోపిడి చేసిందని ఏద్దవ చేశారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాకాలం పంటకు సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు.. రైతుల సంక్షేమం కోసం బాగు కోరేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు కొంజర్ల వెంకటయ్య , వేణుగోపాల్ రావు, వైస్ చైర్మన్ ముత్తు లింగం, సి.ఈ.ఓ సుధాకర్, ఏఓ ప్రత్యూష, సహకార సంఘం డైరెక్టర్లు , అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలు తప్పక పరిష్కరిస్తా


**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గ పలు కాలనీలలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.శుక్రవారం కాప్రా డివిజన్ మెహెర్ బాబా కాలనీ లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు.కాలనీలో నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.వాటర్ వర్క్ వాళ్ళతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ రోహిత్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**- ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 27,( నిజం న్యూస్ )ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ సంబంధించిన పి రమాదేవి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని నాచారం కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?2,50,000/- రూపాయలు మంజూరు చేయించి, శుక్రవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారుఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ ,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## బాపూజీ స్ఫూర్తితో రాజ్యాధికారాన్ని బహుజనులకు చేరువచేద్దాం

### - గజ్జెల సత్యరాజ్ గౌడ్.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,( నిజం న్యూస్)కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను చిలుకానగర్ చౌరస్తాలో సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్జెల సత్యరాజ్ గౌడ్ విచ్చేసి ప్రసంగిస్తూ మహనీయుల విగ్రహాల పక్కన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన పెట్టాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది కొండా లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి దశ ,మలి దశ ఉద్యమాలలో పాల్గొన్న మహోన్నత వ్యక్తి , వారి ఆశయ సాధన కోసం అందరం కలిసి పని చేయాలని ఆయన జయంతి సందర్భంగా కొనియాడారు, ఈ కార్యక్రమంలో అంబటి జగదీష్,కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, తెలంగాణ సంపత్ ,పవన్ కుమార్, మంచాల రఘు, నల్లవెల్లి మహేందర్, డాక్టర్ రాజు, కట్కూరి రాజేశం ,వెంకట్ రెడ్డి, కొంపల్లి రాజు, నర్సింగ్ నేత, సుదర్శన్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి ట్రేడర్స్ ఉపాధి కింద ఏర్పాటు చేసిన వ్యాపార కేంద్రం ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27( నిజం న్యూస్)భారత ప్రధాని నరేంద్ర మోడీ "స్టార్ట్ అప్ "కార్యక్రమంలో భాగంగా ఎస్ బి ఐ ద్వారా"ముద్ర "తరుణ్ తనకా లేని రుణం పొంది స్వయం ఉపాధి కింద ఏర్పాటుచేసిన "వారాహి ట్రేడర్స" ప్రశాంత్ నగర్, లో ఏర్పాటుచేసిన వ్యాపార కేంద్రం ను . నేడు ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఈ సందర్భంగా ప్రభాకర్ ప్రసంగిస్తూ ముద్రా రుణాలు పేద వర్గాలకి చిరు వ్యాపారులకు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడటానికి ఎంతో దోహదం చేస్తున్నదని పేర్కొన్నారు ,ఎలాంటి పూచికత్తు లేకున్నా కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆదేశాలతో ఇస్తున్నారని ప్రభాకర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు భరత్ రెడ్డి ,రాజేష్ ,రామ్ రాజ్ యాదవ్ ,అజయ్ గుప్తా ,కొండలరావు పుప్పాల వెంకటేశ్వర్లు, ప్రదీప్ కుమార్, సోనీ , స్థానికులు అనేకమంది పాల్గొన్నారు అనంతరం అక్కడే ఉన్న కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు,

## రాచకొండ సిపి కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27, ( నిజం న్యూస్) భారత స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఆత్మగౌరానికి ప్రతీక అని భారత స్వతంత్ర పోరాటంతో పాటు తొలి, మలిదశల తెలంగాణ పోరాటంలో గొప్ప పాత్ర పోషించారని పేర్కొన్నారు. వారి కృషికి గుర్తుగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి వారి పేరు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజి క్విట్ ఇండియా ఉద్యమం గైర్ ముల్కీ ఉద్యమాల్లో పాల్గొనడమే కాక, తెలంగాణ సాధనలో కూడా ఇప్పటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. బడుగుబలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్లో మంగళ గౌరీ షాపింగ్ మాల్ ను ఆవిష్కరించిన సినీ తార క్రీతి చెట్టి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27( నిజం న్యూస్ ) పిర్జాదిగూడ లోని వరంగల్ ప్రాంత ప్రధాన రహదారి పిల్లర్ నెంబర్ 21 వద్ద బోడుప్పల్లో నూతనంగా ఏర్పాటు చేసిన మంగళ గౌరీ షాపింగ్ మాల్ ఏడవ బ్రాంచ్ ను ప్రముఖ సినీనటి కుమారి కృతి శెట్టి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఎంత అందమైన అన్ని రకాల బ్రాండ్ ను ఒకే దగ్గర లభించేలా షాపింగ్ మాల్ ఏర్పాటు చేసిన డైరెక్టర్లకు కృతి శెట్టి అభినందనలు తెలిపారు, ఈ షాపింగ్ మాల్ లో కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులకు అనుగుణంగా అద్భుతమైన షాపింగ్ అనుభూతిని ఒకే చోట సమగ్రంగా అందజేసే విధంగా రూపొందించారు, ఇందులో అత్యంత విస్తారమైన శారీస్ మెన్స్ వేర్ ఉమెన్స్ వేర్ కిడ్స్ వేర్ అందుబాటులో ఉన్నాయి, మాల్ ప్రారంభోత్సవ దసరా దీపావళి ప్రత్యేక ఆఫర్లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంగళగిరి షాపింగ్ మాల్ డైరెక్టర్ కృష్ణమూర్తి అన్నారు,

## పినపాక ఎంఈ ఓ గా బాధ్యతలు స్వీకరించిన నాగయ్య



పినపాక సెప్టెంబర్ 27(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక పినపాక మండల విద్యా శాఖ అధికారిగా కె నాగయ్య బాధ్యతలు స్వీకరించారు బయ్యారం జడ్పీ పాఠశాల లో ప్రాధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు మండలం లోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూస్తూ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కు సక్రమంగా విద్యను అందేలా సూస్తానన్నారు నూతన ఎం ఈ ఓ నియామకం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



సెప్టెంబర్ బీ27: నిజం చెబుతాం న్యూస్) కొత్తగూడెం: తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బి ఇందిరా, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ అధికారి వేల్పుల విజేత, కలెక్టరేట్ ఏవో రమాదేవి,బి.సి. సంఘ నాయకులు కొదుమూరి సత్యనారయణ , శ్రీ మోతుకురి ధర్మారావు , శ్రీ చిప్పా శ్రీనివాస రావు , శ్రీ గుమలాపురం సత్యనారయణ , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం

### - ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దాసరి శేఖర్.



భద్రాచలం సెప్టెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం భూపతి రావు కానీ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు చనగ అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దాసరి శేఖర్ మాట్లాడుతూ మాల జాతి ముద్దు బిడ్డ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మహేంద్ర మాదిగ ఎమ్మెల్యే నాగరాజు పై తప్పుడు ఆరోపణ చేయటం సరికాదని మాలలకు అన్యాయం జరుగుతుంటే ఎమ్మెల్యే నాగరాజు అన్ని కార్యక్రమంలో పాల్గొంటూ ఉంటా ఉంటే కేవలం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కేవలం సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ విషయంలో దొడ్డిదారిన వచ్చిందని ఇది రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణ వ్యతిరేకంగా మాల ఎమ్మెల్యేలు మాల ఎంపీలు పోరాటం చేస్తుంటే ఎంఆర్పిఎస్ నాయకులు కావాలని అడ్డుపడుతున్నా రని ఇలాంటి ఆరోపణలకు భయపడేది లేదని దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టు తీర్పు సరికాదని దాసరి శేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య దేవరాజు మద్దేటి జయ ట్ విజయ జెట్టి జయ కాపుల సూరిబాబు దాసరి నరేష్ మహర్షి కుమార్ శీను తదితరులు పాల్గొన్నారు.

## ఓట్స్ ర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు కు కనీసవెతనం 26వేల ఇవ్వాలి

### - సిఐటియు డిమాండ్



భద్రాచలం సెప్టెంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ కార్మికులు జనరల్ బాడీ సమావేశంలో సి ఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నరసారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జరిగే కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,26,000 వేలు కనీస వేతనం ఇవ్వాలని ,పని భద్రత కల్పించాలని, అర్హులైన వారందరికీ పిఎఫ్, ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అర్హులైన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, మహిళా కార్మికుల రెస్ట్ రూమ్లు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో జరిగే కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాని జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు అజయ్ కుమార్, రాయల రాములు, కాపుల రవి, శ్రీను, రాయ ల సాయి, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



సత్తుపల్లి సెప్టెంబర్ 27 (నిజం న్యూస్) ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మంలో కమిషనర్ సునీల్ అడిషనల్ డిసిపి ప్రసాద్ అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ మరియు వైద్య అధికారి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు ఖమ్మం జిల్లా రిజిస్టర్ ఆఫీస్ ఆఫీసర్ మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం కమిషనర్ గారితో కొన్ని ముఖ్యంశాలపై అవేర్నర్స్ మీటింగులు కల్పించుటకు ఏర్పాటు చేయుటకు పరిమిషన్ అడగక మానవ హక్కులపై వినియోగదారుల హక్కుల పై పోక్ష చట్టాలపై ఆన్లైన్లో మోసాలపై తదితర చట్టాలపై అవగాహన కల్పిస్తూ సార్ అని అడగగా ఆఫీసర్ స్పందించి వెంటనే అవకాశం ఇచ్చినటువంటి కమిషనర్ గారికి సునీల్ దత్ గారికి హ్యూమన్ రైట్స్ టీం కృతజ్ఞతలు తెలియజేసినారు అదేవిధంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బడపటి దాసు హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి యనమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇన్చార్జి చిన్న యేసు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా నెంబర్ కృష్ణవేణి తల్లాడ మండల అధ్యక్షులు కుమారి తదితరులు పాల్గొనడం జరిగినది

## నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన, వెన్నపూసల సీతారాములు



పాలేరు: నెలకొండపల్లి న్యూస్ సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వెన్నపూసల సీతారాములు గారిని, నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా చైర్మన్ గారు, మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నాయకత్వంలో, పార్టీ బలోపేతానికి ,అందరం కలిసి, కృషి చేయాలని కోరడం జరిగింది, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరడం జరిగింది, చైర్మన్ గారు, నేలకొండపల్లి మార్కెట్ అభివృద్ధి కి,కృషి చేస్తానని చెప్పడం జరిగింది. నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుం డా బ్రహ్మం, మాజీ సర్పంచ్ నవీన్ జై పొంగులేటి శ్రీనన్న, జై కాంగ్రెస్ పార్టీ

## టీజీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ఎఫ్. ఏ. సి. ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన గండి ఉపేందర్ రావు




మహబూబాబాద్/ సెప్టెంబర్ 27 : (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శివారు అనంతారం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ రావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టడం తనకెంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ పురోగతికి తన వంతు కృషి చేస్తానని గండి ఉపేందర్ రావు చెప్పారు.

## మల్టిపర్పస్ వర్కర్స్ ఆరోగ్య జాగ్రత్తలు తప్పకుండ తీసుకోవాలి

### - పినపాక జనంపేట ప్రాథమిక ఆరోగ కేంద్రాల వైద్యురాలు దుర్గాభవాని శృతి



పినపాక సెప్టెంబర్ 27(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక పినపాక మండలం ప్రాథమికఆరోగ్య కేంద్రం జానంపేట గ్రామం లో ప్రాథమిక రోగ్యాకేంద్రంనందు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీ లలో ని గ్రామాల లోని విధులు నిర్వహించే మల్టీపర్పస్ వర్కర్స్ తప్పని సరిగా ఆరోగ్య జాగ్రత్త నియమాలు తీసుకోని పాటించాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని జానంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యురాలు శృతి తెలిపారు పినపాక మరియు జనంపేట ఆరోగ్య కేంద్రం ల పరిది లోని వివిధ గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న మల్టిపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిస్థానిక సెక్రటరీ ల సహకారం తో ఈ వైద్య పరీక్షలు నిర్వహించిన ట్లుగా డాక్టర్ తెలిపారు స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమం లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గ డాక్టర్ శృతి తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం పి ఓ వెంకటేశ్వరరావు సెక్రటరీ లు ఖాజా హుస్సేన్ ఆదినారాయణ వెంకటేశ్వర్లు సందీప్ సాంబాశివరావు ఉపేంద్ర ఉమామహేవ్వరావు నాగేశ్వరావు చంద్రకుమార్ నాగిని జ్యోతి పద్మ అరుణ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి క్రీడలకు రాధిక స్కూల్ విద్యార్థుల ఎంపిక



పినపాక సెప్టెంబర్ 26(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఎలిసిరెడ్డిపల్లి ఆశ్రమపాఠశాల నందు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడలలో రాధిక స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ ను చూచించారు దీనితో నలుగురు క్రీడాకారులు ను జిల్లా స్థాయి పాఠశాల క్రిడలకు ఎంపిక చేసారు ఈసందర్భంగా పాఠశాల కార్సపెండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మొదటి సారి జిల్లా స్థాయి క్రిడలకు విద్యార్థుల ఎంపిక పట్ల ఎంతో ఆనందంగా ఉంది అన్నారు పిల్లలు సెల్ ఫోన్ లకే పరిమితమైన ఈ రోజులో పాఠశాల స్థాయిలో జిల్లా క్రీడలకు ఎంపిక కావడం శుభపరిణామం అన్నారు మునుముందు పాఠశాల లో క్రీడా పోటీలను నిర్వహించి జిల్లా స్థాయికే కాకుండా స్టేట్ స్థాయికి వెళ్లే క్రీడాలని ప్రోత్సాహయిస్తానని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసిన్హారెడ్డి సంపత్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా పాఠశాల ప్రిన్సిపాల్ సజిమాత్ పి ఈ టీ మహేష్ ఇంచార్జ్ టీచర్స్ ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు విద్యార్థుజిల్లా స్థాయి క్రీడలు కు ఎంపిక ఐన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు

## లిప్రజా శ్రేయస్సే పోలీస్ ల ద్యేయం ఎస్ఐ రాజ్ కుమార్



పినపాక సెప్టెంబర్ 27(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ప్రజలకోసమే పోలీసులు ఉన్నారని ప్రజా శ్రేయస్సే పోలీసుల ద్యేయమనిగతం తో పోలిస్తే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని ఈ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ అన్నారు పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతి పరిధిలో గల చింతలపాడు వలస ఆదివాసి గ్రామాన్ని సి ఆర్పి ఆఫ్ సిబ్బంది తో కలిసి ఆయన సందర్శించారు అనంతరం వారి కష్ట శుఖాలు అడిగి తెలుసూకున్నారు అత్యంత మారుమూల ప్రాంతాలలో ఉండే ఆదివాసి లతో కష్టసుఖాలు అడిగి తెలుసు కొన్నారు మీ సంక్షేమమే మాధ్యేయం అన్నారు మీ సంక్షేమమే మా లక్ష్యం అంటూ భరోసా ఇచ్చారు గిరిజనుల శ్రేయస్సు పోలీస్ శాఖ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువు కొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ దని అన్నారు ఆదివాసి పిల్లలు కూడా బాగా చదువు కోవాలని వారుకూడా పోలీస్ డాక్టర్ వంటి వృత్తులు చేస్తుంటే చూడాలని అన్నారు గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటామని అన్నారు అసాంఘిక శక్తుల కు సహకరించి కేసులపాలు కావద్దని సూసించారు ఈ కార్యక్రమం లో స్థానిక పోలీసులు సి ఆర్ పి ఆఫ్ పోలీస్ లు పాల్గొన్నారు

## ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ



ఇల్లందు సెప్టెంబర్ 27 (నిజం న్యూస్ తెలంగాణ రాష్ట్రమంతా బస్సు యాత్ర చేపట్టటం మరియు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పిన వీరుడు ధీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమం నిజం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం తెలంగాణ విముక్తి పోరాటం మూడు దశా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఓవైపు ఉద్యమాలే కాకుండా ఎమ్మెల్యేగా మంత్రిగా డిప్యూటీ స్పీకర్ గా పనిచేసే ప్రజా సేవలో రాణించిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీ గారిది ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని ఇల్లందు పట్టణం నందు జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గారు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ ఇల్లందు పట్టణ మండలం ముఖ్య కీలక నేతలు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి వారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలువేరి సత్యనారాయణ దేవీలాల్ నాయక్ 11వార్డు కౌన్సిలర్ జెకె శీను ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ బావు సింగ్ ఇల్లందు మండల ఇంచార్జ్ యులమద్ది రవి లాల్ సింగ్ ఇల్లందు పట్టణ కమిటీ అబ్దుల్ నబీ గిన్నారపు రాజేష్ సాతాల హరికృష్ణ రాచపల్లి శ్రీను తెలంగాణ ఉద్యమ నాయకులు ఆదూరి రవి ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం కాసాని హరిప్రసాద్ యాదవ్, ఎస్ కే సర్దార్ చాంద్ పాషా సయ్యద్ బాబా 7వార్డు కౌన్సిలర్ సామల మాధవి 14 వార్డు కౌన్సిలర్ సంద బిందు నారపాక వసంతరావు, సామల రవితేజ ఎలమందల వాసు సంద ప్రవీణ్ కడగంచి వీరస్వామి కావేటి రమేష్ పోబోలు కిరణ్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే ఘాజి ఇల్లందు పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత ఉపాధ్యక్షురాలు గంద్రతి చంద్రావతి నారాయణమ్మ మునిగంటి శివ రామ్ లాల్ పాసి కిషన్ పాసి కందుల రఘువీరారెడ్డి వర రమేష్ బి సత్యనారాయణ పాలడు రాజశేఖర్ ఈదుల ముత్తయ్య, కుక్క రాము పూదూరి లక్ష్మీనారాయణ అజ్మీర రాందాస్ ఎజ్జా నాగేశ్వరావు కమురుద్దీన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎఫ్ ఎల్ ఎన్ సర్వేను పరిశీలించిన డైట్ ప్రిన్సిపాల్



బోనాకల్ : సెప్టెంబర్ 27.నిజం చెపుతాం: మండలంలోని ఆలపాడు, చిరునోములప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను డైట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు బీఈడీ ఉపాధ్యాయులచే ఒక్కొక్క విద్యార్థిని ప్రత్యేక యాప్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఎంపిక చేసి వాటిల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు నివేదికను రాష్ట్రానికి పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సత్యనారాయణ రాజు, ఎంఈఓ దామాల పుల్లయ్య ఉన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ,వారి అనుచరులు వ్యాపార కార్యాలయాల్లో (ఈడీ) సోదాలు



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 27 నిజం ప్రతినిధి: ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు న్యూఢిల్లీ నుంచి నగరానికి చేరుకుని రెవెన్యూ మంత్రి ఇతర వ్యక్తులకు సంబంధించిన 16 బృందాలు సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం మొత్తం 16చోట్ల ఏకకాలంలో కొనసాగుతున్న సోదాలు ఉదయం 5గంటల సమయం నుండి కొనసాగుతున్న ఈడీ సోదాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారాలపైనే దృష్టి సారించింది ఈడీ అధికారులు జూబ్లీహిల్స్ లోని పొంగులేటి ఇంటి వద్ద సీఆర్పీఎఫ్ బలగాలను ఉంచి సోదాలు నిర్వహిస్తున్నారు రాఘవ కన్స్ట్రక్షన్స్ ఇన్ఫ్రా కార్యాలయాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి ఈ కంపెనీ ఇటీవలే నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ పనుల్లో ఒకదాన్ని దక్కించుకుంది గత నవంబర్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి కార్యాలయాలు ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే గతంలోనూ ఈడీ రైడ్స్ పై ముందే ఊహించి చెప్పిన పొంగులేటి ప్రస్తుతం జరుగుతున్న ఈడీ రైడ్స్ పై ఇంకా పొంగులేటి స్పందించలేదు ఈడీ రైడ్స్ హిమాయత్ సాగర్, ఫామ్ హౌస్ జూబ్లీహిల్స్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం



శేరిలింగంపల్లి, 27 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : – గోపనపల్లి గ్రామం లో రూ.50 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు డిఈ విశాలాక్షి మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ గారు అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి,మురుగ,పల్లపు చంద్రమౌళి, నరసింహ ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడలో నడవాలి

### - టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 27 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే పరితపించిన ఉద్యమ శిఖరం,బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రధాత ప్రజాస్వామిక వాది, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ నాయకుడు. ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప యోధుడు కొండాలక్ష్మణ్ బాపూజీ అని ఆయన కొనియాడారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి అప్పటి నాయకులందరికీ ఎంతో స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడనీ ఆయన కొనియాడారు. ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించి, ప్రజా నాయకుడుగా పేరొందిన వ్యక్తీ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పి.శశిధర్ రెడ్డి , ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి,అందెకర్ జగదీష్, మాజీ కౌన్సిలర్ దివాకర్, సంస్థ అడ్మిన్ మేనేజర్ పాల్గుణ్ కుమార్, రమణ మూర్తి, రాజశేఖర్, అనిల్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శం



చేవెళ్ల, సెప్టెంబర్ 27 (నిజం న్యూస్) : కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. 1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమన్నారు. తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు అడెట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, శర్వలింగం, బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, జయశంకర్, మధుసూదన్ రెడ్డి, శంకరాచారి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, ప్రకాష్ గణేష్, హర్షిత్, ప్రకాష్, భార్గవ్ రెడ్డి జయసింహ, రఘునాథ్ రెడ్డి నవీన్, ఉపేందర్, త్రినేత్ర, శ్రీతం, చంద్రం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డులో ప్రయాణం.. ఆర్టీసీ బస్సు టైర్ పంక్చర్



చేవెళ్ల, సెప్టెంబర్ 27 (నిజం న్యూస్) :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లను ఊహించుకోవడం కష్టం. చేవెళ్ల నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్డుపై ప్రయాణించాలని అనుకున్నారంటే భ్రమే, అడుగుకో గుంత, అడిగితే తంటా అన్నట్లు తయారైంది చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి. శుక్రవారం గుంతల రోడ్డులో ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సు టైరుకి పంక్చర్ కావడంతో డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. మెహిదీపట్నం నుంచి కందవాడ వరకు నిత్యం ప్రయాణికులను తీసుకెళ్లే ఆర్టీసీ బస్సు, ఎప్పటిలాగే ప్రయాణికులతో బయలుదేరింది. రోడ్డుపై ఉండే గుంతల పరిస్థితి తెలిసిన డ్రైవర్ రోజు మాదిరిగానే, బస్సును నెమ్మదిగా తీసుకెళ్తున్నాడు. అయితే ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామ ప్రధాన రహదారిపై వెళ్తుండగా బస్సు వేగంలో వచ్చిన మార్పులను డ్రైవర్ పసిగట్టాడు. మరి కొంత దూరం వేళ్తే బస్సు చక్రాలు ఊడిపోతాయనేలోగా డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించాడు. ఆర్టీసీ డ్రైవర్ బస్సును చాకచక్యంగా పక్కకు ఆపాడు. . ఆ సమయంలో బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు చక్రం పంక్చర్ కావడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలం చెల్లిన బస్సులను బస్సులను నడుపుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బస్తీ సమస్యలు పరిష్కరించాలంటూ శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ నీ కలసిన బస్తీ వాసులు





షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ సెప్టెంబర్ 27శుక్రవారం( నిజం చెపుతాం న్యూస్ )న్యూ హఫీజ్ పేట్ లోని ప్రేమ్ నగర్ మార్తాండ నగర్ ఆదిత్య నగర్ లో వీధి లైట్లు వెలగడం లేదని అలాగే జిహెచ్ఎంసి వాళ్లు సరైన సమయంలో చెత్తను తీసుకువెళ్లడం లేదు మరియు మ్యాన్ హెూల్స్ నిండిపొర్లుతున్నాయని బస్తీ వాళ్లు ఈరోజు శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ విషయాన్ని గమనించిజగదీశ్వర్ గౌడ్ జిహెచ్ఎంసి వాళ్లకు మరియు విద్యుత్తు అధికారులకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది బస్తీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు తొందరగా ఈ పనులను చేయాల్సిందిగా ఫోన్లో చెప్పారు మరెప్పుడు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందిని కోరార ఈ విషయానికి స్పందించిన జిహెచ్ఎంసి సిబ్బంది చేరుకొని మ్యాన్ హెూల్స్ క్లీన్ చేశారు మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ బస్తీల్లో ఏ సమస్య వచ్చినా మన జగదీశ్వర్ గౌడ్ అన్న దృష్టికి తీసుకెళ్లడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు ఎల్లవేళలా ప్రజలు మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేయడం జగదీశ్వర్ గౌడ్ అన్న గొప్పతనం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సయ్యద్ నవాజ్ అలీ, షైక్ ఇస్మాల్, అహ్మద్, యాదయ్య పాల్గొని బస్తీ వాళ్ళందరి తరపునుంచి జగదీశ్వర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు

## నూతన ఎస్ఐని సత్కరించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) : ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డిని శుక్రవారం చేవెళ్ల మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారితో మాట్లాడుతూ.. చేవెళ్ల మండల పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని కోరారు. సీఐని కలిసిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, శర్వలింగం, బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, జయశంకర్, మధుసూదన్ రెడ్డి, శంకరాచారి, చంద్రశేఖర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, జయసింహరెడ్డి, రఘునాథ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కేశంపేట సెప్టెంబర్ 27 (నిజం చెపుతాం) కేశంపేట మండలం బొదనంపల్లి గ్రామము లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ తండ్రి తర్ర జంగయ్య అకాల మరణం జరిగినది. అట్టి విషయం కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తెలుసుకొని మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో మృతిని కుటుంబ సభ్యులకు 25000 రూపాయలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు గూడ వీరేష్ శ్రీదర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,గిరియాదవ్,తైద పర్వతాలు, రాజేందర్ రెడ్డి, లాలమెని చంద్రయ్య, కొడురు రాములు, వెంకట్ రెడ్డిక,హరీశ్వర్ రెడ్డి,గ్రామస్తులు నగెశ్, పాండు,నర్సింహ్మ, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ

### షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా ఘన నివాళులు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ....






(నిజం న్యూస్ షాద్నగర్ )లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడుగా, అనంతర కాలంలో తెలంగాణ స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమనేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి అజరామరమని అన్నారు. రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు తెలంగాణ సోయి కలిగిన ప్రతి ఒకరికీ ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, సేలంద్రం ఈశ్వర్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 27 నిజం ప్రతినిధి: హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. బంజారాహిల్స్ లోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో చోరీకి పాల్పడిన దుండగులు పలు వస్తువులు ఎత్తికెళ్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు నిందితులు బిహార్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు

## జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ని కలిసిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 27 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజక వర్గం రహమత్ నగర్ డివిజన్ వాసులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది ఏదురుకోవడం గ్రహి%శీ%చిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరగా చేపట్టాలని జి హెచ్ ఎం సి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ని కోరడం జరిగింది చౌరస్తా జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ విషయం పై విజిట్ చేయాలని కోరగా జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి వచ్చే వారం లో పర్యటిస్తానని హామీ ఇవ్వడం జరిగింది

## రేషన్ దొంగల పై పి డి యాక్ట్ నమోదు చేస్తాం

### - పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన రఘునందన్.



మహేశ్వరం, సెప్టెంబర్ 27 నిజం న్యూస్ ప్రతినిధి:రేషన్ బియ్యం కేసుల్లో పట్టుబడ్డ వారిపై పి డి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి జైలు కు పంపడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన ం ఎ ౦ ౨ న ం ద న్ హెచ్చరించారు.శుక్రవారం నాడు ఆయన కందు కూరు పోలీస్ స్టేషన్ లో పీ డి ఎస్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వివరాల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కొందరు వ్యక్తులు అదే పనిగా రేషన్ బియ్యం దందా చేస్తున్నట్టు సమాచారం ఉందన్నారు.రెండు,మూడు మార్లు పట్టుబడ్డ వారిపై పి డి యాక్ట్ ప్రకారం కేసు నమోదు కావడం తథ్యం అని రఘునందన్ స్పష్టం చేశారు.యాచారం,అమన్ గల్,తదితర పోలీస్ స్టేషన్ ల పరిధుల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులు నమోదు అవుతున్నాయని రఘునందన్ అన్నారు.ఆయా కేసుల్లో పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేయడమే కాక వారి డ్రైవింగ్ లైసెన్సు, రద్దు కు కూడా రవాణా శాఖ కు సిఫారసు చేయనున్నట్టు రఘునందన్ స్పష్టం చేశారు.